TELTEL/2021/81079
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం ఎడిటర్ : అనిల్ కుమార్
CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

## రాష్ట్రంలో వంతెనల పరిశీలన..!



2

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

# అబ్బఛా! ఏం చెప్పారు.. కేంద్ర మంత్రిగారు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

ఎన్నికల వేళ నాయకులు చేసే వ్యాఖ్యలు, చేసే ప్రసంగాలు వినసొంపుగా కంటే.. అబ్బఛా! నిజమేనా? అని అనిపించేలా ఉంటాయి. తాజాగా కేంద్ర మంత్రి, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు కూడా.. అచ్చంగా ఇలానే ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు. హైదరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బీజేపీ నాయకురాలు.. కొంపెల్లి మాధవీ లత పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈమె ప్రచారాన్ని జోరుగా ముందుకు సాగిస్తున్నారు. గెలుస్తారా? ఓడు తారా? అనేది పక్కన పెడితే.. ప్రచారం మాత్రం బాగానే చేస్తున్నారు. మధ్య మధ్యలో వివాదాలకు తావిచ్చేలా కూడా వ్యవహరిస్తున్నారు. అరుదైన మూడు తరాల నేతలు వీరే! సరే.. ఈ విషయం పక్కన పెడితే.. తాజాగా కేంద్ర మంత్రి ఇక్కడ జరిగిన ప్రచారంలో మాధవీలత కు అనుకూలంగా ప్రసంగిస్తూ.. అతిశయోక్తులు ప్రయోగించారు. మాధవీలత దెబ్బకు ఓవైసీ హైదరా బాద్ వదిలి పారిపోయారుఅని కేంద్ర మంత్రి అనురా గ్ ప్రకటించారు. అంతేకాదు.. ఆయన అక్కడితోనూ ఆగలేదు. హైదరాబాద్ ముస్లింలు కూడా.. మోడీ కోస ం ఉవ్విళ్లూరుతున్నారు. మాధవీలతను గెలిపిం చేం దుకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు అనేశారు. మరి ఆయనకు ఏ జ్యోతిష్యుడు చెప్పాడో కానీ.. ఇక్కడి నాడిని బాగానే పట్టుకున్నారే.. అని నెటిజన్లు సటైర్లు వేస్తున్నారు. ఇక, తన ప్రసంగంలో మోడీని ఆకాశానికి ఎత్తేశారు. హైదరాబాద్‌లోని ప్రతి గల్లీ మాధవీలత గెలుపు కోసం ఉత్సాహంగా ఎదురు చూస్తోంది. పాతబస్తీలో 40 ఏళ్ల జంగిల్ రాజ్(ఓవైసీ పాలన) నుంచి తమను విముక్తం చేయడానికి మాధవీలత, కమలం వచ్చాయని భావిస్తున్నారు. అని కూడా కేంద్ర మంత్రి ఠాకూర్ సెలవిచ్చారు. కానీ, ఇవన్నీ.. విన్నాక.. స్థానికులు అబ్బఛా! నిజమేనా? ఔనా? అని బుగ్గలు నొక్కుకుంటున్నారు. మరి.. మరోవైపు మోడీ ముస్లింలపై నిప్పులు చెరుగుతున్న విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదని.. నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా చెబితే.. అతికినట్టయినా ఉండాలి.. కనీసం గోడకు సున్నం వేసినట్టయినా.. ఉండాలని.. మరికొందరు పెదవి విరుస్తున్నారు.

## రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల రద్దుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోందని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే పాలనపై గురువారం గాంధీభవన్ లో చార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...మోదీ సర్కార్ దేశంలోని కార్పొరేట్ సంస్థలకు లొంగిపోయి పనిచేస్తుందన్నారు. గత ప్రధానులందరూ కలిసి రూ.54 లక్షల కోట్ల అప్పులు చేస్తే ప్రధాని మోదీ మాత్రం రూ.113 లక్షల కోట్లు అప్పులు చేశారని చెప్పారు. మిగతా 2పేజీలో

## నామినేషన్ వేసిన బండి సంజయ్..




**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ వేసిన తర్వాత కరీంనగర్ లో బండి సంజయ్ భారీ ర్యాలీ నిర్వహించారు.

మిగతా 2పేజీలో

# అక్కడ ముగ్గురూ అభ్యర్థులూ అసెంబ్లీలో ఫెయిల్

**నిజామాబాద్ లోక్ సభ స్థానానికి జరుగతున్న ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పరిస్థితి ఉండడం విశేషం.**



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

నిజామాబాద్ లోక్ సభ స్థానానికి జరుగతున్న ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పరిస్థితి ఉండడం విశేషం. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ నిజామాబాద్ రూరల్ అభ్యర్థిగా సిట్టింగ్ స్థానంలో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి చేతిలో దాదాపు 22 వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు. కోరుట్ల నుండి శాసనసభకు పోటీ చేసి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,305 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశాడు. కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ చేతిలో 15,822 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యాడు.అరుదైన మూడు తరాల నేతలు వీరే! శాసనసభ ఎన్నికలలో ఓటమి పాలైన ఈ ముగ్గురూ వారి, వారి పార్టీల తరపున

మిగతా 2పేజీలో

## గంజాయి వ్యాపారులతో సీఐ బర్త్ డే వేడుకలు..



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

పాతబస్తీ పరిధిలోని మంగళ్ హాట్ పోలీసు స్టేషన్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి చేసిన పని ఇప్పుడు షాకింగ్ గా మారింది. హైదరాబాద్ మహానగరంలోని ఒక సీఐ చేసిన పనికి పోలీసు ఉన్నతాధికారులు ముక్కున వేలేసుకోవటమే కాదు.. ఔరా.. మరీ ఇంత బరితెగింపా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. రౌడీలు.. అక్రమ పద్ధతిలో దందాలు నడిపేటోళ్లు.. జూదరులు.. గంజాయి వ్యాపారుతో కలిసి ఒక సీఐ (డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్) తన పుట్టిన రోజు వేడుకల్ని జరుపుకోవటం సంచలనంగా మారింది.పాతబస్తీ పరిధిలోని మంగళ్ హాట్ పోలీసు స్టేషన్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ చేసిన పని ఇప్పుడు షాకింగ్ గా మారింది. కొందరు గంజాయి వ్యాపారులు.. జూదం ఆడేటోళ్లతో కలిసి ఒక పేకాట క్లబ్ (అనధికారికంగా నిర్వహిస్తున్నారు)లో పోలీసు అధికారి తన పుట్టినరోజు వేడుకల్ని నిర్వహించుకున్నారు దీనికి సంబంధించిన ఫోటోలు.. వీడియోలు వైరల్ అయ్యాయి. మిగతా 2పేజీలో

## తెలంగాణలో కనీసం 12 సీట్లలో గెలిపించండి: అమిత్ షా



2

## మోదీ, రాహుల్ వ్యాఖ్యలు..
### కోడ్ ఉల్లంఘనపై ఈసీ నోటీసులు



2



NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్

## గంజాయి వ్యాపారులతో సీఐ బర్త్ డే వేడుకలు..

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
దీనికి సంబంధించిన ఫోటోలు.. వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో.. హైదరాబాద్ మహానగర పోలీసు కమిషనర్ శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. తానో బాధ్యత కలిగిన పోలీసు అధికారి అన్న విషయాన్ని మర్చిపోయి.. బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన తీరుతో.. సదరు అధికారిని సీపీ కార్యాలయానికి పిలిపించి.. అతడి చేతిలో సస్పెన్షన్ ఆర్డర్ పెట్టినట్లుగా తెలుస్తోంది. సంఘ విద్రోకశక్తులతో చట్టాపట్టాలేసుకున్న తీరుకు గట్టి చర్యలు తీసుకోకుంటే.. క్రమశిక్షణ పూర్తిగా పోతుందన్న విషయాన్ని మరవొద్దు.

## నామినేషన్ వేసిన బండి సంజయ్..

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... కరీంనగర్ లో తాను లోకల్ అని, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్ అని, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తు పట్టని పరిస్థితి ఉందని అన్నారు. తనను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ. 12 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామని... నియోజకర్గ ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ... దేశం మొత్తం ప్రధాని మోదీ వైపు చూస్తోందని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని అన్నారు. మరోసారి బీజేపీకి ఓటు వేసి, గెలిపించాలని కోరారు.

## రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
ఆర్ఎస్ఎస్ అజెండాను బీజేపీ అమలు పరిచిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డబుల్ ఇంజిన్ పేరిట దేశాన్ని బీజేపీ దోచుకుంటుందన్నారు. 60 లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ రంగ ఆస్తులను కేవలం 6 లక్షల కోట్ల రూపాయలకు కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ తెగనమ్మిందని రేవంత్ విమర్శించారు. చార్జ్ షీట్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కనీసం 12 సీట్లలో గెలిపించండి: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారుమరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించారు. తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు."అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం" అని అమిత్‌షా అన్నారు.

## బౌలర్ల విషయంలో రాజీ పడొద్దు.. అలా చేస్తే కష్టమే: నవ్‌జ్యోత్ సిద్ధూ

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
బౌలర్ల ఎంపికలో ఎలాంటి రాజీ పడకూడదని భారత మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సిద్ధూ సూచించాడు. అలాకాకుండా అదనంగా బ్యాటర్‌ను తీసుకుందామని బౌలింగ్ విభాగాన్ని కుదిస్తే ఫలితాలు విభిన్నంగా వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్యానించాడు. జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న పొట్టి కప్ కోసం ఈనెలాఖరులోగా జట్టును ఎంపిక చేయాల్సిఉంది. ఈక్రమంలో సిద్ధూ కూడా బౌలింగ్ విభాగంలో ఎవరు ఉంటే బాగుంటుందో వెల్లడించాడు. "రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లకు నాదొకటే సూచన. మీరు టోర్నీని గెలవాలని భావిస్తే కనీసం ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగాలి. రాజీ అనే అంశంతోనే జట్టు కుప్పకూలేందుకు అవకాశం ఉంటుంది. జట్టులో ముగ్గురు స్పిన్నర్లు కుల్‌దీప్, రవి బిష్ణోయ్, రవీంద్ర జడేజా ఉండాలి. మయాంక్ యాదవ్ ఫిట్‌గా ఉంటే తీసుకోవాలి. ఖలీల్ అహ్మద్, ముకేశ్‌కుమార్, మోసిన్ ఖాన్ జట్టుతోపాటు ఉండాల్సిందే. అదనంగా బ్యాటర్ ఉండటం వల్లే టోర్నీలను గెలవలేం. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటివరకు టైటిల్ విజేతలుగా నిలిచిన ఆయా జట్టు కెప్టెన్లు అత్యుత్తమ బౌలింగ్ ఆప్షన్లతో బరిలోకి దిగారు. ఏడుగురు లేదా ఎనిమిదిమంది బ్యాటర్లు ఉన్నా వరల్డ్ కప్‌ను నెగ్గలేరు.

# అక్కడ ముగ్గురూ అభ్యర్థులూ అసెంబ్లీలో ఫెయిల్ !

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
నిజామాబాద్ లోక్ సభ స్థానానికి జరుగతున్న ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పరిస్థితి ఉండడం విశేషం. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్ అభ్యర్థిగా సిట్టింగ్ స్థానంలో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి చేతిలో దాదాపు 22 వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు. కోరుట్ల నుండి శాసనసభకు పోటీ చేసి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,305 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశాడు. కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ చేతిలో 15,822 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యాడు.అరుదైన మూడు తరాల నేతలు వీరే! శాసనసభ ఎన్నికలలో ఓటమి పాలైన ఈ ముగ్గురూ వారి, వారి పార్టీల తరపున ఈ సారి నిజామాబాద్ లోక్ సభ స్థానం నుండి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికలలో అనూహ్య విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఈ సారి గెలవాలని పోరాడుతున్నాడు. అయితే గత ఎన్నికలలో పసుపుబోర్డు తెస్తానని రాసిచ్చిన బాండ్ పేపర్, సొంత డబ్బులతో తెరిపిస్తానన్న షుగర్ ఫ్యాక్టరీ హామీలు ఈ సారి చిక్కులు తెస్తున్నాయి. శాసనసభ ఎన్నికలకు ముందు పసుపుబోర్డుపై ప్రధానమంత్రితో ప్రకటన చేయించినా కూడా ఆ తర్వాత దాని తర్వాతి పరిణామాల గురించి పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న జీవన్ రెడ్డికి అధికార పార్టీ అన్న కార్డు చూసి ప్రజలు ఆదరిస్తారని భావిస్తున్నాడు. జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర వ్యవసాయ మంత్రి అయ్యేలా చూసుకుందామని రేవంత్ చెప్పడం విశేషం. ఇక గ్రామ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగు సార్లు శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆర్టీసి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నుంచి గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం, సామాజిక నేపథ్యం, బాజిరెడ్డికి పార్లమెంట్ పరిధిలో విస్తృత పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా బలమైన సామాజిక నేత నేపథ్యం, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటం బాజిరెడ్డికి కలిసి వస్తుందని భావిస్తున్నారు. మరి శాసనసభ ఎన్నికలలో ఫెయిల్ అయిన ఈ ముగ్గురు అభ్యర్థులలో లోక్ సభ ఎన్నికలలో ఎవరు పాస్ అవుతారో ఫలితాలు వచ్చే వరకు వేచిచూడాలి.

## మోదీ, రాహుల్ వ్యాఖ్యలు.. కోడ్ ఉల్లంఘనపై ఈసీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వివాదాస్పదమైన విషయం తెలిసిందే. విద్వేష ప్రసంగాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని వీరిపై ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం కోడ్ ఉల్లంఘన కింద భాజపా అధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజస్థాన్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఇదే సమయంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై భాజపా కూడా ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ ఫిర్యాదులను స్వీకరించిన ఈసీ తొలిసారి ఉల్లంఘనగా భావించి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏఐసీసీ అధినేత మల్లికార్జున్ ఖర్గేకు నోటీసులిచ్చింది. ఏప్రిల్ 29 ఉదయం 11 గంటల్లోగా ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఈ నోటీసుల్లో ఎక్కడా మోదీ, రాహుల్, ఖర్గే పేర్లను ఈసీ నేరుగా ప్రస్తావించలేదు. ఇదే సమయంలో రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. "అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపెయినర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి విద్వేష ప్రసంగాలు చేస్తే అవి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి" అని గుర్తుచేసింది.నామినేషన్లకు ముందు.. అయోధ్యకు రాహుల్, ప్రియాంక గాంధీ?రాజస్థాన్‌లోని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంపదను మైనార్టీలకు పంచి పెడుతుందని, మహిళల మంగళసూత్రాలను వదిలిపెట్టదని ప్రధాని దుయ్యబట్టారు. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈసీ దృష్టికి తీసుకెళ్లింది.ఇక రాహుల్ గాంధీ తన ప్రసంగాలతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారని, పేదరికంపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. దళితుడిననే కారణంతో తనను అయోధ్య ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించలేదంటూ ఖర్గే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని కమలం పార్టీ వీరిద్దరిపై ఫిర్యాదులు చేసింది.

# రాష్ట్రంలో వంతెనల పరిశీలన..!

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న చిన్నా, పెద్ద వంతెనలను పరిశీలించేందుకు అధికారులు ఆయత్తం అవుతున్నారు. జిల్లాల వారీగా నిర్మాణ స్థితిగతులపై జాబితాలను రూపొందించే పనిలో ఉన్నారు. గడువు ముగిసినా పూర్తి చేయని నిర్మాణదారులకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. మానేరు వాగులో చేపట్టిన వంతెన గడ్డర్లు సోమవారం రాత్రి కూలిపోవటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఆ వాగులో 2016లో చేపట్టిన వంతెన నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదు. 'పిల్లర్లపై నిలిపిన గడ్డర్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. వాటికి ఊతంగా బేరింగ్‌లు అమర్చకుండా కర్రలను మాత్రమే సపోర్టుగా ఏర్పాటు చేశారు. అవి ఎండలకు ఎండి వానలకు తడిసి పుచ్చిపోవటంతో గడ్డర్లు కూలిపోయాయి' అని ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజినీరు మోహన్ నాయక్ తెలిపారు. వాగులో నీటి ప్రవాహం లేకపోవటంతో ప్రమాదం తప్పిందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రహదారులు-భవనాల శాఖ రూ.4,862 కోట్ల వ్యయంతో 956 వంతెనలను మంజూరు చేసింది. ఇప్పటి వరకు 469 వంతెనలనే పూర్తి చేయగలిగారు. ఇంకా 487 నిర్మాణంలో ఉన్నాయి. ఈ మొత్తం వంతెనల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్, నాన్‌ప్లాన్ నిధుల నుంచి అత్యధికంగా 743 మంజూరు చేసింది. ఈ రెండు విభాగాల నుంచి రూ.4,105 కోట్లు కేటాయించగా 367 పూర్తయ్యాయి. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ల అనుసంధానాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 113కి గాను ఇప్పటి వరకు కేవలం 22 నిర్మించారు. తాజా సంఘటనపై ప్రభుత్వం ఆరా తీయటంతో అధికారులు కదిలారు.

## మత ప్రాతిపదికన కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పిస్తోంది' - మోదీ ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి
అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బాబాసాహెబ్ అంబేడ్కర్ కూడా వ్యతిరేకించారని.. కానీ, కాంగ్రెస్ మాత్రం వక్రమార్గంలో వాటిని అమలుచేసి ఆయనకు వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తనను దుర్భాషలాడుతూ రాహుల్ గాంధీ ఆనందిస్తున్నారని.. అయినప్పటికీ ఆయనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయకూడదన్నారు. మధ్యప్రదేశ్‌లోని మురైనా, యూపీలోని ఆగ్రాలో జరిగిన వేర్వేరు ఎన్నికల ప్రచార సభల్లో మాట్లాడిన మోదీ.. కాంగ్రెస్‌పై మరోసారి నిప్పులు చెరిగారు. ఈసందర్భంగా రాహుల్, అఖిలేశ్‌లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
"కర్ణాటకలో కాంగ్రెస్ అనేకమంది ముస్లింలను అక్రమంగా ఓబీసీ జాబితాలో చేర్చింది. దేశ వనరులు తొలుత ముస్లింలకే చెందుతాయని కాంగ్రెస్ ప్రకటిస్తుంటే.. వాటిపై పేద ప్రజలకే మొదటి హక్కు ఉందని నేను చెబుతున్నా. మతపరంగా ఎటువంటి వివక్ష లేకుండా 80 కోట్ల మందికి భాజపా ప్రభుత్వం ఉచితంగా రేషన్ అందించింది. ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటూ.. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ ఆటలు ఆడుతోంది. వాళ్లు అధికారంలోకి వస్తే 'వారసత్వ పన్ను' పేరుతో ప్రజల నుంచి సగానికి పైగా ఆస్తిని దోచుకుంటుంది" కాంగ్రెస్ అనేకమంది ముస్లింలను అక్రమంగా ఓబీసీ జాబితాలో చేర్చింది. దేశ వనరులు తొలుత ముస్లింలకే చెందుతాయని కాంగ్రెస్ ప్రకటిస్తుంటే.. వాటిపై పేద ప్రజలకే మొదటి హక్కు ఉందని నేను చెబుతున్నా. మతపరంగా ఎటువంటి వివక్ష లేకుండా 80 కోట్ల మందికి భాజపా ప్రభుత్వం ఉచితంగా రేషన్ అందించింది. ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటూ.. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ ఆటలు ఆడుతోంది. వాళ్లు అధికారంలోకి వస్తే 'వారసత్వ పన్ను' పేరుతో ప్రజల నుంచి సగానికి పైగా ఆస్తిని దోచుకుంటుంది"అని మధ్యప్రదేశ్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ పేర్కొన్నారు."మహిళల ఆస్తులపై కాంగ్రెస్ కన్ను పడింది. వాళ్లు అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను పేరుతో ప్రజల సంపదను దోచుకుంటుంది. కానీ, నేను వాటికి కాపలాగా ఉన్నా. యూపీలో ఇద్దరు అబ్బాయిలు (రాహుల్-అఖిలేశ్) బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇచ్చి ఓబీసీ కోటాను తస్కరించాలని కాంగ్రెస్ చూస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లిం లీగ్ స్వభావాన్ని ప్రతిబింబిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఎదగడం కొన్ని శక్తులకు ఇష్టం లేదు. భాజపాకు దేశం కంటే ఏదీ ముఖ్యం కాదు. కానీ, కాంగ్రెస్‌కు మాత్రం వారి కుటుంబమే ప్రధానం' అని ఆగ్రా సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.యూపీలో ఇద్దరు అబ్బాయిలు (రాహుల్-అఖిలేశ్) బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇచ్చి ఓబీసీ కోటాను తస్కరించాలని కాంగ్రెస్ చూస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లిం లీగ్ స్వభావాన్ని ప్రతిబింబిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఎదగడం కొన్ని శక్తులకు ఇష్టం లేదు. భాజపాకు దేశం కంటే ఏదీ ముఖ్యం కాదు. కానీ, కాంగ్రెస్‌కు మాత్రం వారి కుటుంబమే ప్రధానం' అని ఆగ్రా సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.




విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్

# భానుడి భగభగలు, ప్రజల విలవిలలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. కాగజ్ నగర్ లో గురువారం ఉదయం నుండే ఎండలు దంచి కొడుతుండడంతో పజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. అత్యవసర పనులను బయటికి వచ్చిన వారు ముఖానికి స్కార్ఫులు, క్యాపులు, తలపాగా చుట్టుకుని బయటికివస్తున్నారు. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల లాడుతున్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడమే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు

# కొడకంచి బీఆర్ఎస్ ఎంపీటీసీ సంతోష మహేష్ గారు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత పటాన్చెరు

కొడకంచి ఎంపీటీసీ సంతోష మహేష్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా పాలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ జనాభాయి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, నర్సింలు, మహేష్ గౌడ్, అజారుద్దీన్, రవీందర్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకి ఇచ్చిన హామీలని వెంటనే నెరవేర్చండి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. గురువారం నాడు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్" వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారం గ్రామ పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడి వారి బాగోగులు తెల్సుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతుల తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాక రైతులు గోస పడుతున్నారని తెలియజేసారు. మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతుబంధు వెంటనే అమలు చేయాలని పోస్టు కార్డు ఉద్యమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి రాసి పంపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారైన రామసహాయం రఘురామ్ రెడ్డి

అక్షర విజేత : నేలకొండపల్లి

అసలు రామ సహాయం రఘురామిరెడ్డి ఎవరు?

మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల సరిహద్దు మరిపెడకు చెందిన రామసహాయం సురేంద్రరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. పీవీ నరసింహారావుకు అత్యంత సన్నిహితుడు. వరంగల్ ఎంపీగా రెండు సార్లు, డోర్నకల్ ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎన్నికయ్యారు. 1996లో వరంగల్ ఎంపీగా ఓడిపోయిన తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. 1976-77లో హైదరాబాద్ రేస్ క్లబ్ ప్రెసిడెంట్‌గా మొదటి సారిగా పనిచేశారు. ఆ తర్వాత 1983లో రెండో సారి ప్రెసిడెంట్ అయ్యి.. ఇప్పటికీ కొనసాగుతున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, గోల్ఫ్ క్లబ్‌లకు కూడా ప్రెసిడెంట్‌గా చేశారు. ఇంత రాజకీయ, పాలన అనుభవం ఉన్న సురేంద్రరెడ్డి కుటుంబంలో మరో రాజకీయ నాయకుడు రాలేదు. కానీ ఇప్పుడు ఆయన కొడుకు రామసహాయం రఘురామ్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ బరిలో దిగడానికి రంగం సిద్ధం చేసుకున్నారురామసహాయం రఘురామ్ రెడ్డి సికింద్రాబాద్ క్లబ్ ప్రెసిడెంట్‌గా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్‌గా ఉన్నారు. రఘురామ్ పెద్ద కొడుకు వినాయక్ రెడ్డి.. ప్రముఖ నటుడు వెంకటేశ్ పెద్ద కూతురు అశ్రితను పెళ్లి చేసుకున్నాడు. రఘురామ్ రెడ్డి చిన్న కొడుకు అర్జున్ రెడ్డి.. మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి కూతురు స్వప్ని రెడ్డిని పెళ్లి చేసుకున్నాడు. ఢిల్లీ లెవెల్‌లో చక్రం తిప్పిన పొంగులేటి.. తమ్ముడికి కాకపోయినా వియ్యంకుడికి టికెట్ ఇప్పించుకోవడంలో దాదాపు సఫలం అయ్యారు. రఘురామ్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రకటించది

# నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారం ప్రారంభం

## రామంతపూర్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నర్సాపూర్ నియోజక వర్గం మాసాయిపేట మండలంలోని రామంతపూర్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు సువాసిన్ రెడ్డి లతో కలిసి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు అనంతరం దర్గాలో పూజ నిర్వహించి, అనంతరం రామంతపూర్ నుంచి ప్రత్యేక రథంలో ప్రచార పర్వం మొదలుపెట్టారు.

**నన్ను ఆశీర్వదించి ఇందిరమ్మ రుణం తీర్చుకోండి: కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు**

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, మెదక్ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ రుణం తీర్చుకోవాలని, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించాడు. మొదటి రోజు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మాసాయిపేట లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో నీలం మధు ముదిరాజ్ మాట్లాడారు. మెదక్ ప్రాంతానికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని సేవ చేశారని, మెదక్ నుంచి పోటీ చేసి గెలిచిన తర్వాత మెదక్ జిల్లాను ఆమె శస్యశ్యామలం చేశారని మెదక్ జిల్లాలో మంచినీటి ప్రాజెక్టులు, భారత ప్రభుత్వ రంగ పరిశ్రమలు పెద్ద ఎత్తున నెల కోల్పోరని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇందిరా గాంధీ పోటీ చేసిన నేల నుంచి నేను పోటీ ఇస్తున్నాను నన్ను ఆశీర్వదించి మెదక్ పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని, మెదక్ పార్లమెంట్ స్థానాన్ని సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆశీర్వదించి నన్ను పంపించారు. కనుక మెదక్ పార్లమెంట్ స్థానం నుండి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి మీ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే నన్ను దీవించాలని కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాసాయిపేట ఎంపీటీసీ వి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వి శ్రీకాంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు జంగిటి భూపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముక్క దశరథ, మండల పార్టీ ముఖ్య నాయకులు కొప్పులపల్లి కరుణాకర్ రెడ్డి, కొప్పులపల్లి శ్రీనివాస్ రెడ్డి, జయరాం రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం.

## బిజెపి నాయకురాలు ఎంపిటిసి చల్లా తిరుమల దేవి,నాగులు

అక్షర విజేత తల్లాడ:

దేశ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని తల్లాడ ఎంపీటీసీ చర్ల తిరుమల దేవి తెలిపారు. గురువారం ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో తల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, మండల నాయకులు జిల్లా నాగులు దంపతులు వారి అనుచరులు కొంతమందితో కలిసి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకత్వం చల్ల తిరుమల దేవి దంపతులకు శు భాకాంక్షలు తెలిపి పార్టీలోకి ఆహ్వానించారు. తల్లాడ మండలం నుంచి ఇంకా చేరికలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ చల్ల తిరుమలాదేవి స్వాతంత్ర సభ్యురాలుగా గెలిచి ఎంపీటీసీగా పలు సేవలు అందించారు. జన ఆదరణ కలిగిన నాయకులు పార్టీలోకి రావడం సంతోషకరమైన విషయం అని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు చల్లా నాగులను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. తల్లాడ మండలం నుంచి చేరికలతో మండలంలో బిజెపి పార్టీ మరింత ప్రతిష్టంగా పార్టీ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తారని సూచించారు. ఈ సందర్భంగా చల్ల తిరుమల దేవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఖమ్మం వినోద్ రావు వారితోనే అభివృద్ధి సాధ్యమని భావించి బిజెపిలో చేరామని తెలిపారు.



మోడీ ప్రభుత్వ కులమతాలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యమని దేశ సంక్షేమ అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి ఒక్కరు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిజెపి అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, రాయల రమేష్,చౌడ నాగేశ్వరావు,చల్ల నరేష్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, సోలంకి ప్రవీణ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**-మోడీ పాలన దేశానికి చాలా అవసరం**
**-ధరూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ ధారూర్ మండల అధ్యక్షులు ఎం రమేష్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలోని రుద్రారం, గట్టేపల్లి, గట్టేపల్లి తాండ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం రమేష్ మాట్లాడుతూ మోడీ పాలన చాలా అవసరమని అన్నారు. కుల మతాలకు అతీతంగా మోడీ పరిపాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావలసిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, బిజెపి నాయకులు రాజనాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకులు విశ్వనాథం, అనిల్ గౌడ్, గిరి గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



అక్షర విజేత
రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ నందు, ప్రాజెక్ట్ ఆఫీసర్ అద్వర్యం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతు రాబోయే రోజుల్లో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని విలయినంతవరకు అందరు సైకిల్ మీద ప్రయాణం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణాపూర్ ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు. సేఫ్టీ ఆఫీసర్ రామరాజు. ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచి సెక్రటరీ ఆంజనేయులు. ఓసిపి కార్మికులు పాల్గోనడం జరిగింది.

## పెద్ద శంకరంపేట్ మండలం ఉత్లూరు గ్రామం నుంచి బి ఆర్ ఎస్ విడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలోపెద్ద శంకరంపేట మండలం ఉట్లూరు గ్రామం నుండి బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు నీరుడి సాయిలు, ,గోపాల్ గౌడ్, దుర్గయ్య, వడ్ల బ్రహ్మయ్య, సాయగౌడ్ మరియు గ్రామ పెద్దలు కార్యకర్తలు గ్రామంలోని 100 మంది బి ఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ వచ్చిన నాలుగో నెలలోనే నాలుగు గ్యారంటీలు అమలు చేశారని ఇంకా ముందు ముందు ఎన్నో విధాలుగా పనులు అన్ని అభివృద్ధి పనులు అమలు అవుతాయని కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అంటేనే ప్రజా పాలన అని అన్నారు.



# గోశాల లో మెగా వైద్య శిబిరం నిర్వహణ 1093 కోడెలకు వైద్య పరీక్షల నిర్వహణ

**రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ మంజు వాణి పర్యవేక్షణలో కోడెలకు వైద్య పరీక్షలు వ్యాక్సినేషన్ నిర్వహణ**



అక్షర విజేత వేములవాడ,
దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని కోడేల కోసం ప్రభుత్వం మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. కోడె మొక్కులు చాలా ప్రసిద్ధి, కోడెను కడితే చాలు కోరిన కోరికలు తీర్చే రాజన్న కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. రెండు రోజుల క్రితం శ్రీ రాజరాజేశ్వర పుణ్యక్షేత్రానికి వచ్చిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు రాజన్న దర్శనం అనంతరం గోశాల లను సందర్శించి, కోడెల సంరక్షణ పై తీసుకుంటున్న చర్యలకు అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన వైద్య చికిత్స, వ్యాక్సినేషన్ అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోశాలలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 1093 కోడెలకు వ్యాక్సినేషన్ చేయడంతో పాటు వివిధ రకాల రుక్మతులతో బాధపడుతున్న వాటికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. కోడెలకు ఇలాంటి వ్యాధులు ఎందుకు వ్యాపిస్తున్నాయి అనే విషయాన్ని



తెలుసుకునేందుకు వైద్యులు క్షేత్రస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఈ నివేదికను రాష్ట్ర సీఎం ఓ కు అందించనున్నారు. కమిషనర్ గోషాలను పరిశీలించిన విషయం సి.ఎం.ఓ దృష్టికి వెళ్లగా విషయంపై ఆరా తీసిన సంబంధిత అధికారులు పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులను మొత్తం చేసి వెంటనే రాజన్న కోడెల సంరక్షణకు చర్యలు చేపట్టాలని, కోడెలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. సి.ఎం.ఓ ఆదేశాలతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ మంజువాణి పర్యవేక్షణలో గురువారం కోడెలకు వైద్య పరీక్షలు వ్యాక్సినేషన్ నిర్వహించారు. రెండు గోశాలలో ఉన్న 1093 కోడెలకు 8 మంది వైద్యులు, 15 మంది సిబ్బంది సహకారంతో వైద్య పరీక్షలతో పాటు అవసరం ఉన్న కోడెలకు వ్యాక్సినేషన్, గాలి కొంటూ వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య ఈవో కృష్ణ ప్రసాద్ వైద్య సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి , రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## దోమలను అరికడదాం ఆరోగ్య సమాజానికి పునాది వేద్దాం శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్ గజ్వేల్



అక్షర విజేత గజ్వేల్:-
గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్ నందు ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమంలో మురికి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని దోమల వల్ల అనేక రకమైన వ్యాధులు సంక్రమిస్తాయని ఫైలేరియా మలేరియా . డెంగు .చికెన్ గునియా లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంటి పరిసరాలలో నీటి నిలువ కుళాయిలను .కొబ్బరి చిప్పలను .తొట్టిలను. ఎయిర్ కూలర్స్ లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ముఖ్యంగా మనము నిద్రిస్తున్న సమయంలో మచ్చర్దానులను. ఆల్ అవుట్లను ఓడమాసు లాంటి క్రిములను వాడి దోమల నుండి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ డాక్టర్ సంధ్య అరుణ స్టాఫ్ నర్స్ సుగంధ దివ్య రష్మీ అరుణ హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ .జోసఫ్ పాండు ల్యాబ్ టెక్నీషియన్%ం% ఆశ వర్కర్లు నవిత మంజుల రమ రాజు మరియు పారామెడికల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు




# నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక



అక్షరవిజేత,టేక్మాల్ :
పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా పెద్దశంకరంపేట్ కు నేడు సాయంత్రం 6.30 ని.లకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఆయనతో పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేక్టార్ లు రానున్నారని టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ టేక్మాల్ మండలంలోని అన్ని గ్రామ అధ్యక్షులకు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కార్యకర్తలు ,మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాగలరని కోరారు...

## రంజిత్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలి నవాబు పెట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. గురువారం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నవాబుపేట్ మండల పరిధిలోని ఎత్రేజ్ పల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి నామినేషన్ కు భారీగా తరలి వెల్లారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ నవాబుపేట్ మండలం నుండి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం

**-చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం**
**-ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సి కొండయ్య**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సి కొండయ్య అన్నారు. గురువారం దారూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు సి కొండయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిదితో మాట్లాడుతూ, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం కృషిచేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదల కోసం ఆలోచించే కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

## జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో పునరుద్ధరణ పనులను పరిశీలన




అక్షర విజేత రామకృష్ణాపూర్

మంచిర్యాల జిల్ల రామకృష్ణాపూర్ లోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆవరాన్ని తనిఖీలు చేసిన మంచిర్యాల విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న త్రాగు నీటి సౌకర్యం, టాయిలెట్స్ పునరుద్ధరణ, యూరినల్ ల నిర్మాణం.తరగతి గదుల మైనర్ రిపేర్స్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను క్వాలిటీ తో పనులు తొందరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ ఏ ఓ కె.చౌదరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్,పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



అక్షర విజేత గజ్వేల్ :-

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల్ లోని లింగారెడ్డి పల్లి గ్రామం లో గత వారం రోజుల కిందట జడల పరుశురాములు అనారోగ్యంతోమరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ మాజీ ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజపేట కనక లక్ష్మీ చంద్రం, ఉప సర్పంచ్ తిగుల్లబాలకిషన్, బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాతల్లి కరుణాకర్ గ్రామ బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మంద భూమయ్య, పడదం బిక్షపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బత్తిని వాసుదేవ్, ధ్యాప అశోక్, బి ఆర్ యస్ యూత్ అధ్యక్షుడు పిట్టల కనకయ్య, బింగి రమేష్, ఒగ్గు కుమార్, మ్యాక ఐలయ్య, బొ క్కు మల్లయ్య, ఏనుగుల కనకయ్య, మ్యాక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సుల్తాన్ పురం గౌడ కల్లుగీత కార్మికులు...
## పార్టీ కండువా కప్పిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య...



గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేటిదొడ్డి మండలం సుల్తాన్ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌడ కల్లుగీత కార్మికులు సుల్తాన్ పురం సర్పంచ్ రాజు,పాతపాలెం ఆనంద్ గౌడ్, నందిన్నె రామన్ గౌడ్,హన్మంతు, వెంకటేశ్వర రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు...కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్లమెంటు ఎన్నికలలో గెలుపు కోసం పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గౌడ సంఘం నాయకులు గోపాల్ గౌడ్, బసవరాజు గౌడ్, పెద్ద గోపాల్,శివరాజు గౌడ్, సిద్దప్ప గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, బడేన గౌడ్, కృష్ణయ్య గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని మాట్లాడారు.... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,శ్రీనివాస్ గౌడ్,గోపాల్ వర్మ,గువ్వల గోపాల్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు,కృష్ణయ్య గౌడ్,స్వామి నాయుడు,సుభాస్,ముల్కలపల్లి జగదీష్ గౌడ్ తదితరులు ఉన్నారు

# మలేరియా ను అరికట్టడం మనందరి భాద్యత
## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ డి ఎం హెచ్ ఓ కార్యాలయం లో మలేరియా అవగాహనా ర్యాలీని జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ పాల్వాన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 న ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకుంటామని, ఈరోజు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా అవగాహనా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని, 2030 నాటికి మలేరియా ను నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పడడం వలన మలేరియా కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు.ఐనప్పటికి మలేరియా వ్యాదిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలని,పనికి రాని పాత్రలు, పాత టైర్లు, నీటి తొట్టిలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పగిలిన కప్పులు, కుండలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాలనియన్నారు.ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్టిలపై మూతలు ఉంచాలనీ,ప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారాబోసి కొత్త నీటిని నింపాలి. దీనినే ఫ్రైడే - డ్రై అంటాం.దోమల ప్రభావం ఉన్న ప్రాంతాలలో ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు కానీ, మస్కిటో మస్కిటో కాయిల్డ్ కానీ, వాడాలి.ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.గ్రామాలు, పట్టణాలలో ఫాగింగ్ చేయడం ద్వారా లేదా నీటి నిల్వ గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా, గంబుషియా చేపలను వదలడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు.గత కొన్ని సంవత్సరాలు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతర పర్యవేక్షణ ప్రజలలో అవగాహన కలిగించడం వలన గడిచిన రెండు సంవత్సరాలుగా మన వికారాబాద్ జిల్లా లో ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో డి ఎం హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

# కోళ్ళ దాన, గుడ్లు, భూ కుంభకోణంలో మునిగిన రంజిత్ రెడ్డి

**-మహిళల ఆత్మగౌరవం కాపాడిన బిజెపి పార్టీ**

**-కరోనా మహమ్మారిని తరిమేసిన ఘనత మోదీది**

**-దేశ ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ**

**-భారతదేశ అగ్ర దేశంగా మారడానికి కారణం మోడీనే**

**-ప్రపంచదేశాలు నరేంద్రమోదీని పెద్దన్నగా చూస్తున్నాయి**

**-జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు న్యాయవాది కోకట్ మాధవరెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

బిఆర్ఎస్ బిజెపి ఒక్కటేనని దుష్ప్రచారంతో కాంగ్రెస్ గట్టెక్కిందని వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు న్యాయవాది కోకట్ మాధవరెడ్డి విమర్శించారు. చేవెళ్ల పార్లమెంటుపై బిజెపి జెండా రెపరెపలాడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుప్తా బంకెట్ హాల్లో పెద్దింటి నవీన్ కుమార్ అధ్యక్షతన పార్లమెంటు ఏర్పాటు చేసిన దళిత మోర్చా సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని కొనియాడారు. మే 13న జరిగే ఎన్నికల్లో కోండా విశ్వేశ్వర్ రెడ్డిని బలపరుస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ కు తగిన గౌరవం ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించారని ఆయన గుర్తు చేశారు. కరోనా మహమ్మారితో ప్రపంచ దేశాలతో పాటు దేశ ప్రజలు ప్రాణభయంతో తల్లడిల్లారన్నారు. దేశ ప్రజల ప్రాణాలను రక్షించేందుకు స్వంతంగా కరోనా వ్యాక్సిన్ తయారు చేయించారని ఆయన స్పష్టం చేశారు. కరోనా వ్యాక్సిన్ ను ప్రపంచ దేశాలకు అందించి పెద్దన్నగా అవతరించాడన్నారు. గడ్డం రంజిత్ రెడ్డి కోళ్ళదాన, గుడ్లు, భూ కుంభకోణంలో కూరుకుపోయిన వ్యక్తి అని ఘాటుగా స్పందించారు. పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీకి ముచ్చటగా మూడవసారి అధికారం ఇవ్వాలని స్పష్టం చేశారు. కేంద్రంలో ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చేవెళ్ళలో కొండావిశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. నిమ్నకులాలకు, అణగారిన కులాలకు ముద్ర పథకం కొండంత అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి, శేరి శ్రీధర్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజ్ గెలుపే లక్ష్యం...
## కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న చేరికలపర్వం...

అక్షర విజేత గజ్వేల్ :-

జగదేవపూర్ : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీళ్ల మధు ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరినా జగదేవ పూర్ ముదిరాజ్ సంఘం మండల యువజన అధ్యక్షులు , హేమ సురేష్, మునిగాడప ముదిరాజ్ సంఘం అధ్యక్షులు స్వామి,కిషన్, శ్రీనివాస్ పలువురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బి ఆర్ఎస్ బిజెపి పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చి ప్రభుత్వమని రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో, జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, ఫాక్స్ మాజీ చైర్మన్, నరేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు, రాగుల రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజీస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన వన నర్సరీలో మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం
## జిల్లా ఉద్యాన అధికారి సత్తార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఇతర కమిటీ సభ్యులతో కలిసి వికారాబాద్ జిల్లా లోని ఉద్యాన వన నర్సరీ లో ఉన్న మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం గురువారం నిర్వహించబడిందని ఉద్యాన వన శాఖ అధికారి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి జిల్లా ఉద్యాన అధికారి సత్తార్,లక్ష్మణ్ కోఆర్డినేటర్ డాట్ సెంటర్ తాండూర్, వ్యవసాయ సహాయ సంచాలకులు వినోద్ కుమార్ వ్యవసాయ సహాయ సంచాలకులు వినోద్ కుమాంపాల్గొని బహిరంగ వేలం నిర్వహించారు.ఇట్టి వేలంలో బాబు ఇట్టి వేలంలో బాబు రెండు లక్షల 75000 వేల రూపాయలు అధికంగా వేలం పాట పాడి మామిడి చెట్లకు ఫల సాయం 2023 -24 సంవత్సరానికి గాను దక్కించుకున్నారని తెలిపారు.ఈ వేలం కార్యక్రమంలో ఉద్యాన అధికారి అర్చన , కమల, గఫూర్ స్నేహిత తదితరులు పాల్గొన్నారు.




SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# అడవి పంది దాడిలో ఉపాధి హామీ కూలీకి తీవ్ర గాయాలు

అక్షర విజేత కొండపాక
కొండపాక మండలం బందారం గ్రామం అడవి పంది దాడి చేయడంతో ఉపాధి హామీ కూలీకి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. బందారం గ్రామానికి చెందిన పలువురు మహిళా కూలీలు గ్రామ శివారులో కూలి పనులు చేస్తుండగా అడవి పంది వచ్చి వారిపై దాడి చేసింది. దాంతో గంగుల మంజుల అనే ఉపాధి హామీ కూలీకి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే అంబులెన్స్ లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

# జే ఈ ఈ మెయిన్స్ లో క్వాలిఫైడ్ అయినా నవోదయ విద్యార్థి విజయ్




అక్షర విజేత గజ్వేల్ :
జె ఈ ఈ మెయిన్స్ లో క్వాలిఫైడ్ అయినా నవోదయ ఎంపీసీ విద్యార్థి మరాఠీ విజయ్ 72. 8734519 ఎస్సీ మాదిగ కు ర్యాంకు వచ్చినందుకు తల్లిదండ్రులు మరాఠీ వసంత, బాలచంద్రం అన్నయ్య వివేక్, వారి కుటుంబం సభ్యులు అందరూ చాలా సంతోషపడి స్వీట్లు పంచుకున్నారు. కష్టపడి చదివి ర్యాంకు సాధించిన విజయ్ నీ అభినందించారు.

# బెహరా ఆధ్వర్యంలో 92 వార్డులలో విస్తృత ప్రచారం



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా అసెంబ్లీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్న జీవీఎంసీ కో-ఆప్షన్స్ సభ్యులు బెహర భాస్కరరావు ఆధ్వర్యంలో 92 కు వార్డు ఇందిరానగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారం కొనసాగిస్తూ ప్రతి ఇంటిని సందర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని 100% సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఆయన మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డే అని అన్నారు, అలాగే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం రోజున డ్రై డే పాటించాలి డాక్టర్ మౌనిక




అక్షర విజేత మల్యాల కొండగట్టు
ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో గురువారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మౌనిక మాట్లాడుతూ ప్రతి శుక్రవారం రోజున డ్రై డే పాటించాలన్నారు.దోమల ద్వారా మలేరియా,ఫైలరియా, డెంగు,చికెన్ గున్య లాంటి వ్యాధులు వస్తాయని కావున దోమలు పెరగకుండ, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలన్నారు, మాస్కితో కాయిల్స్ వాడాలి,నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక,సిహెచ్ఓ పి లక్ష్మి,డి పిఎంఓ దేవుసింగ్,హెల్త్ సూపర్ వైసర్ సునంద, రమణమ్మ,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది:: ఆడారి ఆనంద్ కుమార్



అక్షర విజేత గోపాలపట్నం:: రానున్న ఎన్నికల తరువాత విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీ జెండా మాత్రమే ఎగురుతుందని, పశ్చిమ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు, గురువారం జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో కుమారి కళ్యాణ మండపంలో జరిగిన 91 92 వార్డుల కేడర్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమంలో వైయస్సార్సీపి జెండా మాత్రమే ఎగురుతుందని, అత్యధిక మెజారిటీతో గెలవాలంటే నాయకులు కార్యకర్తలె కీలకమని, పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు, పార్టీ ఘన విజయానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో గట్టి కృషి అవసరమని అన్నారు, పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరవేసి సత్తా చూపుదామని,ఇది ఆయా అవార్డుల నాయకులు కార్యకర్తలు పనితనం మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు, నియోజకవర్గంలో వైసీపీకి సానుకూల వాతావరణం ఉందని, ప్రజలలో వైసిపి పట్ల మంచి అభిప్రాయం ఉందని దీనిని ఓట్లుగా మార్చుకునే విధంగా కష్టపడాలని అన్నారు, కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్సే రహమాన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ఎస్ ఎల్ ఎఫ్ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహ సారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలలోత్రాగు నీటి సమస్య రాకుండా చూడాలి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లా లో అన్ని గ్రామ పంచాయతి పరిదిలో వేసవి కాలం ఉష్ణోగ్రత లు ఎక్కువ ఉన్న సందర్భంగా గ్రామాలలో తాగు నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాద్యత మీ అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురు వారము సాయంత్రం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతిలలో గ్రామ ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా చుఅడాలని, ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులు తగు నీటి సరపరా కు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. మిషన్ బగీరథ వాటర్ వాడే విదంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని అన్నారు. వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉన్నందున గ్రామాలలోప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పక్షులకు ప్రతి గ్రామం లో ప్లాస్టిక్ పెద్ద బౌల్స్ ఏర్పాటు చేసి నీటిని నింపి పెట్టాలని, అదేవిదంగా పశువులకు నీటి తొట్లు శుభ్రం చేసి నీటిని ఏర్పాటు చేసి ఫోటోలు పంపించాలన్నారు.జిల్లా లో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ సమీకరణ పై మండలం వారిగా ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో అడిషనల్ డి ఆర్ డి ఏ సరోజ, డి పి ఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

# మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగుర వేస్తాం... వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు.... బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య



అక్షర విజేత గజ్వేల్ :-
గజ్వేల్ : రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిద్దా మని జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1 గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహ కారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థికసామాజిక పునాదిని రాష్ట్రానికి వే శారని తెలిపారు. కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలే సిందని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రా ధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు. 100 అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వంద రోజులు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బండ్ పేపర్ మీద రాసి ఇచ్చిన మోసం వదలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అని అన్నారు. నాడు కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు ఉన్నదా అని మోటార్లు కాలిపోతున్నాయని ట్రాన్స్ఫార్మర్లు వెళుతున్నాయి అన్నారు. ఎక్కువ పింఛన్ ఇవ్వకపోగా జనవరి నెల పింఛన్ ఏ కొట్టిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం. 500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని చెప్పి ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు.ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు..ఇంటింటికిమంచి నీళ్ళు ఇచ్చింది, కేసీఆర్ కిట్ ఇచ్చింది, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ఇచ్చింది, చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని, రైతు బంధు, రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు ..మొన్న ఎన్నికల్లో కొద్దిలో ఓడి పోయామని, నేడు బదులు తీర్చు కోవలన్నారు...జూటా మాటల రఘునందన్ కు బుద్ది చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఎడ్లు బండి, నిరుద్యోగ భృతి, ఫించన్లు, రైలు బండి తెస్తా నని మోసం చేశాడని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయనని చిత్తుగా ఓడించారన్నారు..కేసీఆర్ కన్నా భక్తుడు ఎవరన్నా ఉన్నారా అని, యాదగిరి గుట్ట బ్రహ్మాండంగా నిర్మించుకోలేదా అని ఆయన తెలిపారు.. దేవుని మీద రాజకీయాలు బీజేపీ వాళ్లు చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు..11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు..100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళ లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రారామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ కోసం తరలిన నాయకులు

మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొనడానికి కొండపాక మండలం నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీగా గురువారం తరలి వెళ్లారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు నుంచి పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జాగృతి నాయకులు అనంతల ప్రశాంత్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు రాగల దుర్గయ్య లతోపాటు పలువురు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్

## మరికల్ పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం



అక్షర విజేత :మరికల్/ ధన్వాడ
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రావణి, డాక్టర్ హర్షిత ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాల ప్రాంతంలో, వారి ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. మలేరియా రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకొవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమారి కళ్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం 91 92 వార్డుల కార్యకర్తల సమావేశం గురువారం జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అసెంబ్లీ అభ్యర్థి ఆనంద్ కుమార్ పాల్గొనగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు కుమారి కళ్యాణ మండపము నుండి 91 92 వార్డులలో బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని, ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్సే రెహమాన్, పేడాడ రమణి కుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, 91 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహ సారుదులు, వివిధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## పాలమూరు పార్లమెంటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న... జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...



మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా, ఈరోజు మహబూబ్ నగర్ కలెక్టర్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి తరపున వారి భార్య ఆశ్లేష గారు మరొక నామినేషన్ వేశారు, వారితో పాటు నారాయణపేట ఎంఎల్ఏ చిట్టెం పర్ణిక రెడ్డి, జెడ్పీ ఛైర్పర్సన్ సరిత తిరుపతయ్య, స్వర్ణ సుధాకర్ రెడ్డి జెడ్పీ ఛైర్పర్సన్ మహబూబ్ నగర్, వనజా ఆంజనేయులు గౌడ్ నారాయణపేట జెడ్పీ ఛైర్పర్సన్ పాల్గొన్నారు.వారితో పాటు మధుసూదన్ బాబు, ఆర్. తిరుమలేష్,సంగాల మద్దిలేటి, షమీ,రాజేష్, షాష, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఎంపీగా కరీంనగర్ కు చేసిందేమిలేదు

### అభివృద్ధి చేసే వినోద్ కుమార్ గెలిపించండి
### కాంగ్రెస్ కు మూడవ స్థానం
### కాంగ్రెస్, బిజెపికి ఓటు వేస్తే మోరిలో వేసినట్టే
### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



అక్షర విజేత,చొప్పదండి: పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13, 5 వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపియాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గడపగడపకు ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించారు. చొప్పదండి మున్సిపల్ పరిధిలోని మిగతా వార్డులలో కూడా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య , కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి, పలు వార్డుల కౌన్సిలర్లు ఇన్చార్జీలు డాక్టర్ అమిత్ భూపతిరెడ్డిలు ఏఎంసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించడం మీ వంతునియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడం నా వంతు



అక్షర విజేత విశాఖ బ్యూరో:: నన్ను మీ చల్లని చేతులతో ఆశీర్వదించి ఓటు వేయండి, నియోజకవర్గ అభివృద్ధి నేను చూసుకుంటాను అని ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి కేకే రాజు అన్నారు, గురువారం 23వ వార్డులో స్థానిక పెద్దలతో కలిసి ప్రియదర్శిని కాలనీ, తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, అనంతరం స్థానిక పెద్దలతో సమావేశం నిర్వహించి తనను ఆశీర్వదించమని కోరారు, గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యత స్వీకరించిన తర్వాత నుండి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్కరి సంక్షేమానికి అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని అన్నారు, నియోజకవర్గ అభివృద్ధి పథంలో పయనించాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు, కార్యక్రమంలో కార్పొరేటర్లు మొళ్ళీ అప్పారావు, సాడి పద్మా రెడ్డి, బాక్సర్ రాజు, అశోక్ రెడ్డి, పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్



జోగులాంబ గద్వాల్ జిల్లా...
జిల్లా కేంద్రం గద్వాల్...
మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు, అలాగే అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈనెల 26 నుంచి 30 వరకు (05) రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## అపెక్స్ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు



ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని క్రిష్ణవేణి చౌక్ లో నూతన అపెక్స్ స్కాన్ సెంటర్ ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది.డాక్టర్ గారు ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు .
అనంతరం గద్వాల ఎమ్మెల్యే స్కాన్ సెంటర్ ను పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడిగుడ్ల సలాం మాజీద్, గోపి రెడ్డి, రామకృష్ణ శెట్టి ,మోబిన్, మధు, లక్ష్మీకాంత్ రెడ్డి, సీతారాముల, నర్సింహులు, మౌలాలి, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా జడ్జి



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామిని సిద్దిపేట జిల్లా జడ్జి రఘురాం దర్శించుకున్నారు ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తల చేరిక



అక్షర విజేత కొండపాక
కొండపాకమండలంలోని .మార్పడ్గ గ్రామస్థులు గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి గారి అధ్వర్యంలో, %దీ=వా% పార్టీ సీనియర్ నాయకులు , లచ్చపేట భాస్కర్ , మాజీ %ఙూజూ% డైరెక్టర్ బక్కి నర్సింలు, బాల్ నర్సు, రవి, గఫూర్, వీరితోపాటు 20 మంది , కాంగ్రెస్ పార్టీ లో చేరినారు, ఇట్టి కార్యక్రమంలో , జిల్లా ప్రధానకార్యదర్శి అనంతుల నరేందర్, జిల్లా ఉపాద్యక్షులు మల్లేశం, మండలపార్టీ అధ్యక్సులు లింగరావు, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, మాజీ %వీూజ% లక్ష్మారెడ్డి, కనకరములు, మార్పడ్గ అధ్యక్సుడు శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రవీందర్రెడ్డి, బాబు , కుమార్ తదితరులు పాల్గొన్నారు








## హెూటల్ మర్చంట్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న కేకే రాజు



అక్షర విజేత విశాఖ బ్యూరో:: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తూ విశాఖ హెూటల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ద్వారకా నగర్ లో గల హెూటల్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో విశాఖ వైఎస్ఆర్సిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజుతో పాటుగా రాష్ట్ర మంత్రి బొత్సా సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

## మెదక్ లో నామినేషన్ దాఖలు చేసిన సిలివెరి ఇంద్రగౌడ్




అక్షర విజేత గజ్వేల్ :–(మార్కుక్ )
మెదక్ పార్లమెంట్ నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థిగా మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామానికి చెందిన సిలివెరి ఇంద్రగౌడ్ మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అక్బర్,కె బానుప్రసాద్,ఎండీ హుస్సేన్,ఆనంద్ రెడ్డి శ్రీనివాస్,స్వామి,నాయకులు పాల్గొన్నారు

## కౌంటింగ్ సెంటర్ ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ గురువారం ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీ.ఎం.సీ కళాశాలను సందర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోల్ అయ్యే ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారని అధికారులు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు అబ్జర్వర్ కు తెలిపారు. ఆమె వెంట జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, మెప్మా పీ.డీ రాజేందర్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ముగిసిన నామిషన్ల ఘట్టం

**-చివరి రోజున 28 నామినేషన్లు దాఖలు**
**-మొత్తం 42 మంది అభ్యర్థులు...90 నామినేషన్లు**
**-రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చివరి రోజైన గురువారం నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి 28 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి నాల్గవ సెట్ నామినేషన్ సమర్పించారని అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థిగా మీసాల శ్రీనివాస్ రావు కూడా నామినేషన్ వేశారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గంటా చరితారావు రెండవ సెట్ నామినేషన్ వేశారని అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విఠల్ మలావత్ ఇప్పటికే మొదటి సెట్ నామినేషన్ వేయగా, గురువారం మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా సాయి నిఖిల్ రెండు సెట్ల నామినేషన్లు వేశారని, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా అశోక్ గౌడ్ అబ్బగోని రెండవ సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.మన్సూర్ రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని, స్వతంత్ర అభ్యర్థి ఎం.డీ.జమీల్ కూడా ఇప్పటికే మొదటి సెట్ నామినేషన్ సమర్పించగా, గురువారం మరో రెండు సెట్ల నామినేషన్లు వేశారని కలెక్టర్ వివరించారు. స్వతంత్ర అభ్యర్థిగా వేముల విక్రమ్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారని, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా జి.సాయికృష్ణ మూర్తి మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తకొండ శక్తిప్రసాద్ మొదటి, రెండవ సెట్ నామినేషన్లను సమర్పించారని బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్ నాల్గవ సెట్ నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా పుప్పాల లింబాద్రి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ వివరించారు. అలాగే, రాష్ట్రీయ మానవ్ పార్టీ అభ్యర్థిగా బోగిరి పోశం, స్వతంత్ర అభ్యర్థిగా తూముకూరు జీవన్ రెడ్డి, రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి చెంచుల అశోక్ రెండవ సెట్ నామినేషన్, గోపిచంద్రయ్య రెండు సెట్ల నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి శ్రీనివాస్ నాల్గవ సెట్ నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థులు పుప్పాల లింబాద్రి, బీ.బీ.నాయక్ లు రెండవ సెట్ చొప్పున నామినేషన్లు వేశారని, స్వతంత్ర అభ్యర్థిగా వంతడ్పుల మహాతేజ నామినేషన్ సమర్పించారని కలెక్టర్ తెలిపారు.

## సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించండి ఇంటర్ విద్య అధికారి



ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మే నెల రెండవ తేదీ లోగా ఆయా కళాశాలలలో ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి టి. రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెయిల్ అయిన విధ్యర్థులకు మే 24వ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు, రెసిడెన్షియల్ అన్ని కళాశాలలో విద్యార్థుల నుండి బోర్డు నిర్ణయించిన మేరకు ఫీజులను వసూలు చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. అధిక ఫీజులు వసూలు చేసే వారి పై బోర్డ్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు మార్కులలో ఇంప్రూవ్ మెంట్ కోసం కూడా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. మార్కుల రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ కోసం ఆన్లైన్ ద్వారా ఫీజులు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్ కు 100 రూపాయలు, రీవాల్యుయేషన్ కు 600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, రెసిడెన్షియల్ ప్రైవేటుతో పాటు అన్ని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు, తమ కళాశాల లాగిన్ ల ద్వారా విద్యార్థుల నుండి ఫీజులను వసూలు చేసి ఇంటర్ బోర్డు కు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.

## మలేరియా పై పోరాటం వేగవంతం చేద్దాం డాక్టర్ గుగులోత్ రవి కుమార్




అక్షర విజేత మరిపెడ:–
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతు మరింత సమానమైన ప్రపంచం కోసం –మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం అనే నినాదం తో గురువారం మలేరియా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.అనఫిలిస్ అనే దోమలు కుట్టట వలన మలేరియా జ్వరాలు వస్తాయని గ్రామాలలో ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా చేయలని ప్రతి మంగళవారం మరియు శు క్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, మురుగు నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి దోమలు లార్వా లు పెరగకుండ అవగాహనా కల్పించాలన్నారు. ఎవరైనా జ్వరాలు వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించి వెంటనే రక్త పరీక్షలు చేపించి మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత కుమారి, హెల్త్ సూపెర్వైసోర్ వెంకటేశ్వర్లు, కృష్ణ, సుధాకర్, సుదర్శన్, శోభరాణి, లక్ష్మి, సాయిశ్రీ, సిరి, ఏఎన్ఎం శ్రీదేవి, స్వప్న, అనిత, సోములు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ లో సత్తా చాటిన పద్మశాలి బిడ్డ ఉడుత నక్షత్ర



అక్షర విజేత,చొప్పదండి: ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉడుత నక్షత్ర ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపీసీ విభాగంలో 983 మార్కులను సాధించి సత్తా చాటింది కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గుణశేఖర్ భార్గవి దంపతుల కుమార్తె నక్షత్ర కరీంనగర్ లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదివింది నక్షత్ర తల్లిదండ్రులు ఆయిల్ మిల్, లేడీస్ సంపోరియం లో వ్యాపారం చేసుకుంటూ తన కుమార్తెను చదివించడంతో నక్షత్ర ప్రణాళిక బద్ధంగా చదివి ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది

**సివిల్స్ లో కూడా రాణిస్తా**

కష్టపడి చదివి సివిల్స్ లో రాణించేందుకు కృషి చేస్తానని నక్షత్ర తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తానని భవిష్యత్తులో సివిల్స్ లో రాణించి పేదలకు తన వంతు సాయం చేస్తాను అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కేకే రాజు



అక్షర విజేత విశాఖ బ్యూరో:: విశాఖపట్నం నియోజకవర్గం 44 వ వార్డు పరిధి అక్కయ్యపాలెం పాల బూత్ జంక్షన్ లో గల షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే కే రాజు చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు, కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, రేవతి రావు, సంపంగి శ్రీనివాసరావు, అంబటి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూముకుంటనర్సారెడ్డికి దేవాలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



అక్షర విజేత కొండపాక
తూముకుంట నర్సారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ పెద్దమ్మతల్లి పంచమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందించి వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ , కొండపాక మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసవి లింగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిఅనంతుల నరేందర్ ఎరుపుల మల్లేశం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాట రమేష్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సత్కరించిన కేకే రాజు




అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఉత్తర నియోజకవర్గం పరిధి మురళి నగర్ ప్రాంతంలో గల బాలభాను విద్యాలయంలో పదవ తరగతి చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన హేమంత్ కుమార్ అనే విద్యార్థిని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు సాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని కేకే రాజు అన్నారు, అలాగే నేటి బాలలే రేపటి భారత పౌరులని మునుముందు ఈ విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని ఆశీర్వదించారు, ఇటువంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పి సునీత ఎం లక్ష్మీ మరియు స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో సంగాయిలంకలో జాతర సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ జాతర ఉత్సవాల్లో పాల్గొని శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంగాయిలొంక



ఆలయం చాలా పురాతనమైనదని, అక్కడ కొలువైయున్న శ్రీ సంగమేశ్వర స్వామి ఎంతోమహిమ గలవాడని రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముదిరాజ్ లు ఏకతాటిపై వచ్చి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించుకుంటం



అక్షర విజేత గజ్వేల్ :-
గజ్వేల్ మండల ముదిరాజ్ లు మెదక్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలకు చెందిన నటువంటి నీలంమదు ముదిరాజ్ ను గెలిపించాలని సమావేశం నిర్వహించడం జరిగింది. కోల అభిరాం ఫంక్షన్ హాల్లో గజ్వేల్ మండలం లోని ముదిరాజ్ లు అందరు సమావేశం నిర్వహించారు.గజ్వేల్ ముదిరాజ్ అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, నీలంమదు యువసేన ఇంచార్జి సుంకరి మహేష్ ,ఫిషరీస్ డైరెక్టర్ సత్తయ్య ,ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి తలారి భిక్షపతి తదితరులు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి నీలంమదు ముదిరాజ్ కు టికెట్ ఇచ్చినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూంకుంట నర్సారెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతు నీలంమదును అత్యధిక మెజార్టితో గెలిపిస్తామని ముదిరాజ్ లు చెప్పడం జరిగింది. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే దిశగా రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగుతుందని చెప్పారు. బిసిడి నుంచి బిసి ఎ లోకి చేరుస్తామని,మరియు ముదిరాజ్ ప్రత్యేక కార్పొరేషన్ ను ప్రకటిండం పట్ల హర్షం వ్యక్తపరచడం జరిగింది.ఈకార్యక్రమంలో గజ్వేల్ మండలం లోని వివిధ గ్రామాల అధ్యక్షులు ,గుంటుకు భిక్షపతి ,అహ్మదీపూర్ మంద నర్సింలు,మాజీ ఎంపీటీసీ యాదగిరి, సింగాటం రాజు ,రాజశేఖర్, అక్కారం బాల్ రాజు,బెజాగం మహిపాల్, నాగులు,లక్ష్మీ నరసయ్య,దాతర్ పల్లే సత్యనారాయణ, భయ్యారం బాల్ రాజ్ ,శేరిపల్లే మంద రమేష్ ,నర్సింలు బంగ్లవెంకటాపూర్ సామి,మక్తమసాన్ పల్లె రమేష్, సామి ,శ్రీగిరిపల్లె వెంకట్ ,ప్రెజ్నాపూర్ రామకృష్ణ , గజ్వేల్ కేశమైనబాస్కర్,జంగం సుధాకర్, పిట్ల నాగరాజు , కోమటిబండ రమేష్, రంగపేట రమేష్ ,మల్లన్నసాగర్ పల్లగపహడ్ నర్సింలు, కనకయ్య,ఎటిగడ్డకిష్టాపూర్ యాదగిరి ,లింగరాజ్ పల్లే మంద రాజు,ముట్రాజ్ పల్లే సుదర్శన్ ,జంగిటిమల్లేశం ,తదితరులు

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీసిపిఎన్డిటి యాక్ట్ (గర్భస్తపూర్వ గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం) జిల్లాస్థాయి సలహా సంఘం సమావేశం డిఎంహెచ్ఓ కార్యాలయంలోని డిఎం అండ్ హెచ్ఓ చాంబర్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం సుదర్శనం మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని సమావేశాల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై, లింగ సమానత్వము, లింగ వివక్ష, బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మహిళలకి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ల ద్వారా గృహ సందర్శనలో, అమ్మఒడి కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత సమావేశం నుండి ఇప్పటివరకు వైద్య సిబ్బందికి, పర్యవేక్షక సిబ్బందికి డివిజన్ల వారీగా అవగాహన నిర్వహించడమే కాకుండా డిగ్రీ స్థాయిలో మహిళా కళాశాలలో పిసిపి ఎన్.డిటి ఆక్ట్ పై భేటీ బచావో భేటీ పడావో పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా కన్వర్జేన్సీ లో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్, వివో ప్రసిడెంట్లకు అన్ని మండలాల్లో భేటీ బచావో బేటి పడావో, లింగ వివక్ష, లింగసమానత్వం, పై ఒకరోజు అవగాహన వర్క్షాప్ నిర్వహించామన్నారు. న్యూ స్కానింగ్ సెంటర్స్ రిజిస్ట్రేషన్ కోసం మనకు మూడు, అదేవిధంగా రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం 11, అదేవిధంగా క్యాన్సలేషన్ ఆఫ్ స్కానింగ్ సెంటర్స్ గా మూడు చేయడం జరిగిందని కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారి వారి అభిప్రాయాలని తెలియజేయడమే కాకుండా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్స్ రోహిణి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శరణ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, పీఓ డాక్టర్ వెంకటేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ఆరోగ్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుండి కల్పన, ఐసిడిఎస్ నుండి సౌమ్య, డెమో గంగాధర్, ఏవో చందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న సెయింట్ జాన్స్ హై స్కూల్ లో స్కాలర్షిప్ టెస్ట్

అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్కాలర్షిప్ టెస్ట్ ఏప్రిల్ 29 సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ స్కాలర్షిప్ టెస్టులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు వారి మెటర్ను ఫీజులో భారీ రాయితీని కల్పించనున్నారని తెలిపారు. టెస్ట్ లో 90 శాతానికి పైగా మార్కులు సాధించే విద్యార్థులకు సదరు విద్యార్థి చేరే తరగతి నుండి పదవ తరగతి వరకు కూడా పూర్తి ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9989236655 లో సంప్రదించాలని అన్నారు.

## మంత్రిని కలిసిన చిట్టిదేవేందర్ రెడ్డి




అక్షర విజేత కొండపాక
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీప దాస్ లను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని వారి నివాసాలలో కలిసి శాలువాతో సత్కరించారు. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఇటీవలనే బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరాడు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, కొండపాక మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరకొండ బస్సులో పోగొట్టుకున్న మంగళసూత్రం అప్పగింత.



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ ఆర్టిసి డిపో బస్సులో శారద అనే మహిళ హైదరాబాద్ నుంచి మాల్ వరకు ప్రయాణించింది. బస్సు దిగిన తర్వాత 40 వేలు విలువ గల మంగళసూత్రం పోగొట్టుకున్న విషయం గమనించి మాల్ బస్టాండ్ కంట్రోలర్ ద్వారా దేవరకొండ బస్ స్టేషనకు సమాచారం అందించారు. కండక్టర్ యాదగిరి బస్సులో వెతికి జాగ్రత్తగా తిరుగు ప్రయాణంలో మాల్ లో బాధితురాలికి అప్పగించారు. నిజాయితీ చాటిన కండక్టర్ను అధికారులు అభినందించారు

## గుర్తుతెలియని మహిళా మృతి



అక్షర విజేత గజ్వేల్ :-
అందాదా వయస్సు 35 నుండి 40 సంవత్సరములు శవం పూర్తిగా కుళ్లిపోయి ఉంది. శవం పై గుర్తుపట్టడానికి ఎలాంటి ఆనవాలు లేవు ఒక ఫుల్ షర్ట్ బ్లూ కలర్ రెడ్ కలర్ లంగా కలదు గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఎవరైనా గుర్తుపట్టినచో గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించగలరు.



SUBSCRIBE
ENABLE
NOTIFICATION

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్

## ప్రజాసేవకు పట్టం కట్టండి సిపిఎం కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి విజ్ఞప్తి

అక్షర విజేత, కొమురవెల్లి: భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి గత 30 సంవత్సరాలుగా నిస్వార్ధంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న ప్రజా సేవకుడు జహంగీర్ ను గెలిపించాలని సత్తిరెడ్డి కోరారు. గురువారం రోజున పోసాన్పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయలేదన్నారు కేవలం డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేటువంటి దోపిడి పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఈ సందర్భంగా పోసాని పల్లి ప్రజలను కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. బూర్జ పార్టీ నుంచి ఎన్నికైన ఎంపీలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల కష్టసుఖాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి వారిని ఓడించి ప్రజా సేవకుడిని గెలిపించి చరిత్ర సృష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామ్ సాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్ మండల నాయకులు బక్కిలి బాలకిషన్, సత్తయ్య, పూస మల్లేశం, పుట్ట బాబు, పిట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ నామినేషన్ కార్యక్రమంలో నాయకులు కత్తి పోశెట్టి, బొబ్బిలి వేణు, నాయకత్వంలో 45 డివిజన్ నాయకులు, మహిళా కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ నాయకులు “ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్ లో” నిర్వహించిన భారీ బహిరంగా సభలో పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఇంటింటి ప్రచారం



అక్షర విజేత రామకృష్ణాపూర్
బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు వేముల సరస్వతి ఆధ్వర్యంలో, రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాకాల శ్రీలత. అధ్యక్షతన 19వ వార్డు 70వ బూతులో బీజేపీకి చెందిన మహిళలు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మహిళా ఓటర్లతో నరేంద్ర మోడీకి మరోసారి ఓటు వేసి ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన మహిళలందరిపై ఉందని చెబుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ధనలక్ష్మి, మహిళ నాయకురాలు గజంగి రామదేవి, తోట పద్మ, రాచకొండ శారద తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
నేరుడుగు మ్ముబిమండలంలోని బుగ్గ తండా గ్రామానికి చెందిన వాంకునావత్ తవుర్య నాయక్, కుమారుడు శ్రీను అనుష వివాహా విందు రిసెప్షన్ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టిపిపిసి సభ్యుడు జాలె నర్సింహా రెడ్డి, ఎంపీపీ పార్వతి చందు నాయక్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ముక్కమల వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అద్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిటిసి బిక్కు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహాక అధ్యక్షులు పాప నాయక్, తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ మేన్ ఫలితాలలో నారాయణ విజయభేరి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జేఈఈ మెయిన్ 2024 ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థి మద్రి హర్ష ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 848 ర్యాంక్, నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.62 శాతం విజయం సాధించడం నిజామాబాద్ జిల్లాకి, నారాయణ జూనియర్ కాలేజీ గర్వకారణమని నారాయణ విద్యాసంస్థ నిజామాబాద్ ప్రిన్సిపల్ కుంట లక్ష్మారెడ్డి – ఏవో మేదరి శేఖర్, కోర్డిన్ యు వి ప్రసాద్ , జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు అన్నారు. జేఈఈ మెయిన్ లో మొత్తం 28 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారని, ఇది సరికొత్త రికార్డు అన్నారు. 848 ర్యాంకుతో పాటుగా 5908, 14539, 17348 ఇలా 30,000 లోపు 28 మంచి ర్యాంకులు ఉన్నట్లు తెలిపారు. నారాయణ విజయప్రస్థానం ప్రారంభమైందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు, నారాయణ కాలేజీ నిజామాబాద్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిజామాబాదులో ఇంటర్ విద్యలో స్థాపించిన రెండవ సంవత్సరంలో నే జిల్లాలో మొదటి సంవత్సరం 2024 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కు 467, 466, 466, 465, 465, 464, 464, 462, 461 వంటి రాష్ట్ర స్థాయి మార్కులు పొందడం, అలాగే ఇంటర్ 2వ సంవత్సరం లో 991, 987, 986, 985, 984, 982, 980 వంటి బెస్ట్ మార్కులతో నిజామాబాదులో కొత్త శకానికి నాంది పలుకుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ ర్యాంకులు మరియు నీట్ ర్యాంకులు సాదిస్తామని, దీనికి తోడ్పడిన మా అధ్యాపక బృందానికి, నారాయణ మేనేజ్మెంట్ కి, సహకారాన్ని ఇచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## జేఈఈ-2024 ఫలితాల్లో వెక్టార్ విద్యార్థుల హవా




నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఈరోజు ప్రకటించిన ఫలితాల్లో నిజామాబాద్ నగరంలోని వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలతో రాణించారు. దారం హృదయ్ 98.76 (హాల్ టికెట్ నెంబర్ 240310023172) శాతం సాధించగా, బత్తుల సహర్ష 94.33 శాతంతో (హాల్ టికెట్ నెంబర్ 2403101383833), మామూళ్ల సాయి దుర్గ 94.20 శాతం (హాల్ టికెట్ నెంబర్ 240310385941)తో వివిధ ఎన్ఐటి లలో సీటు సాధించగలిగే ర్యాంకులు పొందారని అన్నారు. మొత్తం 25 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ కి సన్నద్ధం కాగా వివిధ కేటగిరీలలో 17 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించారు. సాధారణ స్థాయిలో స్కూలింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులతోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించగలిగామని, పట్టుదల అంకిత భావంతో చేసిన కృషివలనే మంచి ఫలితాలు సాధిస్తున్నామని కళాశాల చైర్మన్ మధుసూదన్ జోషి, డైరెక్టర్స్ గజానన్ సంతోష్, కార్తీక్ లు పేర్కొన్నారు.

## రక్తదానం అందించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి




అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన టోటల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన మామిడాల మనోహర్, ఆపదలో ఉన్న వ్యక్తికి జిల్లా కేంద్రంలో రక్తదానం అందజేశారు. జిల్లా కేంద్రంలో గల మనోరమ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తికి రక్తం అవసరం ఉందన్న నేపథ్యంలో, ఈ విషయం తెలుసుకొని హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధనా కార్యదర్శి మామిడాల మనోహర్ జిల్లా కేంద్రానికి తరలివెళ్లి జిల్లా కేంద్రంలో గల జీవనదారా బ్లడ్ కేంద్రంలో రక్తదానం అందజేసినట్లు తెలిపారు. యువత రక్త దానాలు శిబిరాలు ఏర్పాటు చేసి, రక్తదానం అందిస్తూ, ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

## బిజెపి అభ్యర్థి గెలుపుకు నాయకులు జోరుగా ప్రచారం



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ కేంద్రంలో గల 81, 82వ బూతులో మోర్తాడ్ బిజెపి నాయకులు, కరపత్రాలను పట్టుకొని ఇంటింటికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిజెపి లోక్ సభ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ గెలుపుకు జోరుగా ప్రచారం కొనసాగించారు. జె.లక్ష్మీనారాయణ, భోగ దేవేందర్, మోర్తాడ్ ఎంపీటీసీ, ఎమ్మాజీ మురళి గౌడ్, జే.సీ. గంగారెడ్డి, యానం ప్రసాద్, పలువురు మహిళలు జిల్లా బిజెపి లోక్ సభ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని, ఇంటింటికి తిరుగుతూ, ప్రధాని మోడీ చేపట్టిన 28 రకాల పథకాలలో వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎవరు ఎన్ని మోసాలు, దగాకోరు ప్రచారాలు చేసినా ప్రజలు, రైతులు నమ్మేస్థితిలో లేరని, బిజెపి అభ్యర్థి గెలుపుకే ఉమ్మడి జిల్లాల ప్రజలు అండగా ఉంటు ఎంపీ అరవింద్ ను, గెలిపిస్తారని పేర్కొన్నారు.

## ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలు



అక్షర విజేత
ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు తేదీ అనగా 25-04-2024 గురువారం రోజున పిట్లం పట్టణంలో మహనీయుల జయంతి మాసం పురస్కరించుకుని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావ్ భాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష,కార్యదర్శి హనుమ ప్రవీణ్,బత్తిని పవన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి భాపూలే బాల బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా బోధించడమే కాకుండా,నిమ్న వర్గాల వారు చదువుకొని చైతన్యం కావాలని ,అంటారని తనం,అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేశాడు.ఆధునిక భారత దేశ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి ఓటు హక్కు,వితంతువులు పునర్ వివాహ%శీ% చేసుకొనే హక్కు, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటా,విడాకులు పొందే హక్కు,మహిళ ఉద్యోగులకు మెటర్నిటీ సెలవులు ,,అగ్ర వర్ణ పేదలకు, బీసీ ఎస్సీ ఎస్టీ అని కులలో ఉన్న పేదవారికి రిజర్వేషన్లు కల్పించి,రాజకీయ,ఆర్థిక అన్నిమరియు వివిధ రంగాలలో కుల,మత,లింగ,వర్ణ, ధనిక,పేద బేధం లేకుండా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నవ భారత నిర్మాత అని,బాబు జగ్జీవణ్ రామ్ భారత దేశ ఉప ప్రధానిగా భారత దేశ ప్రజలకు సేవలందించారని ఇలాంటి మహనీయుల సేవలను ,త్యాగాలను గుర్తుచేసుకుని,చిన్న నాటి నుండి విద్యార్థులు బాగా చదుకొని ఉన్నత స్థాయిలో ఉండి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాగ్మరే బాలరాజ్, మాజిత్,ప్రవీణ్,జహంగీర్,కొండ సాయి,ముమ్మరి ప్రేమ్,సాయి కుమార్,మహేష్,పండరీ,దత్తు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇంటర్ ఫలితాల్లో బోధన్ ఉషోదయ కళాశాల విద్యార్థులకు ఎంపీసీ లో 993/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చిన విద్యార్థి కడెం అనిత, బైపిసి లో కర్రుల్ అయిన్ 989/1000 మార్కులతో జుక్కెలె పూజ 987/1000 చిక్లి పూజిత ఎం.పి.సి 467/440 సలమా తపస్సు 436/440, అమీనా బేగం 491/500 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో డి.ఐ.ఈ.ఓ రవికుమార్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా డి.ఐ.ఈ.ఓ రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్రంలో నెం-1 ర్యాంకు సాధించిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఉమ్మడి ఎన్ డి ఏ అభ్యర్థి ఆదిమూలం కె వి బి పురం మండలంలో విస్తృత ఎన్నికల ప్రచారం నేతల ఐక్యతతో ఊపొందుకున్న ప్రచారం



అక్షర విజేత కెవిబిపురం

తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం లో ఎన్డీఏ ఉమ్మడి టిడిపి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం గురువారం తన ఎన్నికల ప్రచారాన్ని కెవిబిపురం మండలంలో 13 పంచాయతీల్లో మండల ఎన్డీఏ ఉమ్మడి నేతల ఐక్యతతో అదే విధంగా బిజెపి జనసేన మాదిగ దండోరా నేతల ఐక్యతతో ఆదిమూలం తన ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి పంచాయతీలో అభ్యర్థి ఆదిమూలం కు ఘన స్వాగతం లభించింది టిడిపి నేతలు ఐక్యంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం అదేవిధంగా బిజెపి జనసేన మాదిగ దండోరా నేతలు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటున్నారు మొత్తం 39 పంచాయతీలకు సంబంధించి 35వేల ఓటర్లు ఉన్న నేపథ్యంలో సమయం తక్కువగా ఉన్నందున ఆదిమూలం ప్రచారాన్ని స్పీడ్ పెంచారు ఎన్నికల ప్రచార రూట్ మ్యాప్ ఆధారంగా గురువారం మండలంలోని అంజూరు అంజూరు పాలెం సూరమాల గుంటిపాడు ఆ దరం కండ్లూరు బ్రాహ్మణపల్లి కర్లపూడి బై రాజు కండ్రిగ కోవనూరు పవనవార కండ్రిగ తిమ్మసముద్రం కొత్తూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం స్థానిక నేతల ఆధ్వర్యంలో కొనసాగింది పార్టీ అధిష్టానం నియమించిన అభ్యర్థి కోనేటి ఆదిమూలంను గెలిపించుకోవాలని నేతలు ఐక్యంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు టిడిపి బిజెపి జనసేన మాదిగ దండోరా పార్టీలు ఉమ్మడిగా ప్రచారంలో పాల్గొంటున్న నేపథ్యంలో అభ్యర్థి ఆదిమూలం రెట్టింపు ఉత్సాహంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ప్రతి పంచాయతీలో ప్రతి గ్రామంలో అభ్యర్థి ఆదిమూలం కు స్వాగతం లభిస్తున్నది మండలానికి సుపరిచితులు పేరు పెట్టి పిలిచే నేతగా ఆదిమూలం ఉన్న నేపథ్యంలో ఓటర్లు సైతం ఆదిమూలమును ఘనంగా స్వాగతిస్తున్నారు ఎన్నికల ప్రచారంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామాంజుల నాయుడు రైతు విభాగం జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ పాల ఏకిరి జిల్లా సాధికారిక కన్వీనర్ వెంకట కృష్ణయ్య మల్లికార్జున రెడ్డి దశనాయుడు వెంకటేశ్వర్లు దొరబాబు నాయుడుఅదే విధంగా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి మండల మహిళా అధ్యక్షురాలు పావని కిరణ్ యాదవ్ చంద్రయ్య నాయుడు సురేష్ రెడ్డి సుబ్రమణ్యం బాలాజీ కన్వీనర్ మునిశేఖర్ యాదవ్ జనసేన కన్వీనర్ తామస్ మరియు అన్ని పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

సూచించారు. రేపటినుంచి వచ్చే నెల 5 వరకు రీవ్యాల్యుయేషన్, రీవెరిఫికేషన్ కు దరఖాస్తుకు గడువు ఉందని మిగతా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## బైకు ను ఢీకొన్న డీసీఎం వ్యక్తి మృతి

అక్షర విజేత



బుధవారం రాత్రి తేదీ 24.04.24 అందజా 09:00 గంటలకు బేగరి సుభాష్ %వా/శీ% మల్లయ్య వయసు 25 కులం : ఎస్సీ మాల ఓ సి సి పెయింటర్ ఆర్ /ఓ భూత్కూర్ గ్రామం వట్టపల్లి మండలం సంగారెడ్డి జిల్లా తన యొక్క బైక్ నెంబర్ టీఎస్15 ఈ డబ్లు 0941 గల దానిమీద పిట్లం



నుండి సంగారెడ్డి వైపు ఎన్ హెచ్ 161 పైన వెళ్తుండగా పిట్లం గ్రామ శివారులోని గడ్డగుండు తండా దాటినా తరువాత అదేసమయంలో సంగారెడ్డి వైపు నుండి వస్తున్న డీసీఎం నంబర్ ఎమ్ హెచ్04 జేయు 1967 గల వాహనము నడుపుతున్న డ్రైవర్ డీసీఎం అతివేగంగా నడిపి సుభాష్ బైక్ ను ఢీకొట్టడంతో సుభాష్ రోడ్డుమీద పడి తలకు బలమైన గాయం అయి అక్కడికక్కడే మృతి చెందాడని మృతుడి భార్య అయిన మౌనిక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్సై నిరేష్ తెలిపారు.

## బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రం మరియు కామారెడ్డి పట్టణంలో జరిగిన రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్బీ ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న కామారెడ్డి, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జనార్ధన్ గౌడ్, బీ ఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, పట్టణ, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..

ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుదం. మేలు చేసేవారికి ఓటు వేస్తేనే మన బతుకులు, మన పిల్లల బతుకులు మారుతాయి. అందుకే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి.పాలిచ్చే బర్రెకు గడ్డి వెయ్యాలి కాని గొడ్డు బర్రెకు కాదు. అదేవిధంగా పని చేసే వారికే ఓటు వేయాలి. మాట చెప్పి నిలబెట్టుకున్న వారిని గెలిపించుకుందామా లేక మాటలు చెప్పి మోసం చేసిన వారిని గెలిపిద్దామా ??కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక రైతుబంధు ఇస్తానని ఇచ్చిండు, పెన్షన్ మొదట రూ. 1000 తరువాత రూ. 2000 చేసిండు. పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి రూ. లక్షా



నూటపదహార్లు ఇచ్చిండు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు ఇచ్చారు. 24 గంటల కరంటు సరఫరా చేసినం, బతుకమ్మ పండుగకు ఆడబిడ్డకు చీరలు ఇచ్చినం. రంజాన్ పండుగకు ముస్లిం లకు, క్రిస్మస్ పండగకు క్రిస్టియన్ లకు బట్టలు పంపిణీ చేశాం.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు.

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మీకు అందితే అందరూ కాంగ్రెస్ కే ఓటు వేయండి. లేకపోతే బుద్ధి చెప్పండి.

రైతుబంధు ఎకరాకు రూ. 15,000,

కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.

అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.

డిసెంబర్ 9న ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు లేదు.

200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, లేదు. రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నాడు. ఎక్కడా లేదు.

ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలి.

లేదు.

మహిళలు నెత్తిన బిందె పెట్టుకుని మోయకూడదనే ఉద్యేశంతో మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ గారు నిర్మిస్తే, ఇప్పుడు త్రాగునీరు సరఫరా చేయలేక పోతున్నారు.

మహిళలు బిందెలు మోసే పరిస్థితి నెలకొంది.

పంటలు వేసిన తరువాత ఎంక్వైరీ చేసి రైతుబంధు ఇస్తామని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు. రైతుబంధు అనేది పంట పెట్టుబడి కోసం ఇచ్చేది.

కాంగ్రెస్ నాయకులకు ఓట్లు, అధికారం కావాలి. ప్రజల కష్టాలు అవసరం లేదు.

కేసీఆర్ గారు కామారెడ్డి ని నూతన జిల్లాగా ప్రకటిస్తే, మోడి గారు కామారెడ్డి జిల్లాకు నవోదయ పాఠశాల ఇవ్వలేదు. దేశంలో 150 మెడికల్ కాలేజీలు ఇస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదు.

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువకులను మోసం చేసిండు. ప్రజలారా బిజెపి కి ఓటు వేసి ఇంకోసారి మోసపోకండి.

పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బాజాప అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ ఏ పని చేయలేదు. అందుకే ఓటుతో బుద్ధి చెప్పాలి.

అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీ గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు.

ఏ పని చేయని వాళ్ళకు ఎందుకు ఓటు వెయ్యాలి.

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారితో నడిచిన వ్యక్తి అనీల్ కుమార్ అనీల్ కుమార్ గారు గెలిస్తే మన బతుకులు, మన బిడ్డల బతుకులు బాగుపడుతాయి.

అందరూ కారు గుర్తుపై ఓటు వేసి బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గారిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## చిత్తశుద్ధితో చదివి మంచి మార్కుల తో విజయం సాధించిన విద్యార్థులను అభినందించిన - ములుగు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పీ కల్పన

అక్షర విజేత గజ్వేల్:-

తెలంగాణ రాష్ట్రంలో నేడు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో 60.01 శాతం,ద్వితీయ సంవత్సరంలో 64.61 శాతం ఉత్తీర్ణులు కాగా ఈ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. కాగా సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలో గురుకుల ఇంటర్మీడియట్ కళాశాల లో ఎంపీసీ సెకండ్ ఇయర్ లో 37 విద్యార్థులకు36 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ సెకండ్ ఇయర్ లో 100 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 96.74 శాతం ఉత్తీర్ణులు కాగా, బైపిసి ఫస్ట్ ఇయర్ లో 100% ఉత్తీర్ణులు అయినందుకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి కల్పన సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కల్పన విద్యార్థులతో మాట్లాడుతూ చిత్తశుద్ధితో చదివి మంచి మార్కులతో ములుగు గురుకుల కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు. అలాగే ఇకపై ఉన్నత చదువులు చదివి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు.ఎంపీసీ సెకండ్ ఇయర్ టాపర్స్ గా వి. లావణ్య 986 /1000,బి. మనీషా 975 /1000,హిమబిందు 966/1000,పి.అమృత 964/1000,బుస్స శ్రీనిధి 959/1000, ఉత్తీర్ణత సాధించారు. మరియు బైపిసి సెకండియర్ టాపర్స్ గా జి రమ్యశ్రీ 970/1000,జి. ఉమాదేవి 970/1000,ఎస్. రేష్మ 962/1000,జి. దీప్తిషైనీ 962/1000,బి. మహాలక్ష్మి 948/1000, ఉత్తీర్ణత సాధించారు. ఇకఎంపీసీ ఫస్టియర్ టాపర్స్ గా సిహెచ్ అమూల్య 465/470,డి. తేజశ్రీ 463/470,డి. ప్రేరిత 463/470,ప్రనితాశ్రీ 461/470,యు. నంధిని 459/470,ఎన్. అక్షయ 459/470,ఎస్ ప్రహర్షిత 459/470, ఉత్తీర్ణత సాధించారు.బైపిసి ఫస్టియర్ టాపర్స్ గాఎం. మౌనియాశ్రీ 431/440,ఆర్. రాణి 430/440,పి. అమృత 429/440,ఆర్. నవోదయ 428/440,సిహెచ్ కీర్తన 424/440,శృతి 424/440, జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు

## బిజెపి ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు తరలి వెళ్లిన బిజెపి నాయకులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ఏర్గట్ల, కమ్మర్పల్లి, వాహనాలలో బిజెపి నాయకులు ఉమ్మడి జిల్లాల అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి భారీగా బిజెపి నాయకులు తరలి వెళ్లారు. ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ నామినేషన్, అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. నామినేషన్ కు ముందుగా బిజెపి మండల అధ్యక్షులు పుప్పల నరేష్, సీనియర్ నాయకులు సంగేము అనిల్, లక్ష్మీనారాయణ, ఎమ్మార్జీ మురళి గౌడ్, గంగారెడ్డి, యానం కు చెందిన ప్రసాద్, పలువురు బిజెపి నాయకులు ఎంపీ ధర్మపురి అరవింద్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక అనాధ తల్లిని వృద్ధాశ్రమానికి అప్పగించుట

అక్షరవిజేత, దేవరకొండ



ఉదయం 12 గంటలకు హనుమాన్ నగర్ లో ఒక అరుగు మీద కూర్చొని బాధపడుతున్న అనాధ తల్లిని గమనించిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ఆమె వద్దకు వెళ్లి వివరాలడగా ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్న ఆమెను వెంటనే ఆటోలో ఎక్కించుకొని మహాలక్ష్మి వృద్ధాశ్రమానికి వెళ్లి అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి గారికి అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ నవ మాసాలు మోసి పెంచిన కన్నతల్లులని ఇలా వదిలేయడం అన్నది మాతృ ద్రోహం అని, చిన్నప్పుడు మనం ఎంత అల్లరి చేసినా, ఎన్ని తప్పులు చేసినా, కడుపులో దాచుకొని విసుకు చెందకుండా పెంచి పెద్ద చేసిన వారిని రెక్కలు వచ్చిన తర్వాత మనమెందుకు వదిలేయాలి. మన కన్న తల్లిదండ్రులు 60 ఏళ్లు దాటిన తర్వాత చిన్నపిల్లల గా ప్రవర్తిస్తారు అలాంటప్పుడు మనం ఎందుకు విసుక్కోవాలి మనకెందుకు లేదా ఓపిక అనేది ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ తల్లికి సంబంధించిన వారు వచ్చి తీసుకెళ్లవలసిందిగా కోరుచున్నాము ఇట్లు మీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మహిళ వృద్ధాశ్రమం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి,

# కుటుంబ పార్టీలకు గుణపాఠం చెప్పాలి

**-దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ రావాలి..**
**-బిఆర్ స్, కాంగ్రెస్ లు దొందు.. దొందే!**
**-సనాతన ధర్మరక్షణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి..**
**-ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశంలో కుటుంబ పార్టీలకు గుణపాఠం చెప్పాలని, దేశం సుభిక్షంగా, భద్రతంగా ఉండాలంటే మరోసారి ప్రధానిగా మోడీ రావల్సిన అవసం ఉందని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ అన్నారు. హిందూ ధర్మ పరిర క్షణకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములై కమలం వికసించేం దుకు తోడ్పడాలని కోరారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన నాయకుడు ప్రధాని మోడీ అని తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పాత కలెక్టరేట్ మైదానంలో ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని, ఆ రెండు పార్టీల వైఖరి ఒకేలా ఉంటోందని, ఆ రెండు దొందు.. దొందేనని ఉత్తరాఖండ్ సీఎం అన్నారు. దేశంలో కాంగ్రెస్ కు, రాష్ట్రంలో బిఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలు ప్రజలను దోచుకోవడానికి ఓట్లు అడగడానికి వస్తున్నాయని, అభివృద్ధిపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉత్తరకాండ్ ప్రాంతం గంగోత్రి, యమునా, భద్రీనాథ్, కేదార్నాథ్ దేవతలు కొలువు దిరిన ప్రాంతమని తెలిపారు. ఆ ప్రాంతాలను పూర్తిగా అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సమర్థవంతుడని, ప్రధాని మోదీ సహకారంతో నిజామాబాద్ జిల్లాని ధర్మపురి అరవింద్ అభివృద్ధి చేశాడని గుర్తు చేశారు. ఈ సభలో ఇంతమంది ఉత్తేజం, జోష్ ని చూస్తుంటే నిజామాబాద్ జిల్లాలో భారీ మెజారిటీతో ఎంపీ ధర్మపురి అరవింద్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తారని నమ్మకం ఉందన్నారు. ప్రపంచ దేశాలు సైతం మరోసారి ప్రధాని మోడీ కావాలని ఎదురు చూస్తున్నాయన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, కరోనా సమయంలో మన దేశ ప్రజలనే రక్షించడమే కాకుండా ఇతర దేశాలకు వ్యాక్సిన్ అందజేసిన ఘనత మన ప్రధాని మోడీకే దక్కిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో బార్డర్లో ఆర్మీ జవాన్ హర్ హేక్ గోలికో జవాబు దేనే కాతా, కానీ బిజెపి హయాంలో ప్రధాని మోడీ నాయకత్వంలో గోలికే జవాబు పుచ్నే వాలే నహి హై అని గర్వంగా చెప్పారు. ఏ శత్రువైన భారతదేశం వైపు కన్నెత్తి చూడడానికి భయపడుతున్నారంటే ప్రధాని మోడీయే కారణమని తెలిపారు. కానీ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో కాలేదే అని విమర్శించారు. కొన్ని దుష్ట శక్తులు ప్రధాని మోదీని ఆపడానికి కుట్రలు పన్నుతున్నారని, ఎన్ని దుష్టశక్తులు కుట్రలు పన్నిన 400 సీట్లతో అత్యధిక మెజార్టీతో కేంద్రంలో బిజెపి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**500 సంవత్సరాల కలను సాకారం వేళ...**

భారతదేశంలో ప్రజలు అయోధ్య రాముడి దర్శనాని కోసం వందల సంవత్సరాల నుంచి ఎదురు చూసేవారని 500 సంవత్సరాల కలను సాకారం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు. దివ్య రాముడి ఆశీస్సులతో మరోసారి ప్రధానిగా మోడీ విజయం ఖాయమని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమీషాల సహకారంతో పసుపు బోర్డు సాధనలో ఎంపీ అరవింద్ కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. సనాతన ధర్మ రక్షణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై బిజెపికి పట్టం కట్టండని కోరారు. లక్ష్మీదేవి కొలువై ఉండేది కమలంలో నేనని ప్రతి ఇంట్లో కమలం వికసించాలని కోరారు. నిజామాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాలంటే ఎంపీ ధర్మపురి అరవింద్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే జిల్లాలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే పునః ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, అల్జాపూర్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు, ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన అమ్మవార్ల ఊరేగింపు.

**కొబ్బరికాయకొట్టి ఊరేగింపు ప్రారంభించిన చైర్మన్ దొడ్డ.**



అక్షర విజేత తల్లాడ:
ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర బుధవారం నుండి ఆదివారం వరకు జరుగుతుంది. ఈ ఐదు రోజులు అమ్మ వార్లకు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు అందులో భాగంగా బుధవారం రాత్రి అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం అశేష మంది భక్తులతో ఆలయ కమిటీ చేపట్టింది ఈ ఊరేగింపు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటారు. అనంతరం పూజారి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజా కార్యక్రమం ప్రారంభించి అమ్మవార్లను ఊరేగింపుకు సిద్ధం చేసి చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తోపాటు,ఆలయ కమిటీ సభ్యులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్ రావు,దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొడ్డ సాంధీపులు,దిరిశాల వెంకటయ్య,శ్రీనివాసరావు,సుంకర రోశయ్య, రాజారావు,తోట శ్రీనివాసరావు,పేరసాని నరసింహరావు,రాయపాటి నరసింహారావు,తాళ్లూరి బుల్లి రాములు,పావురాల కిట్టయ్య,సాంబ,కొమరాజశ్రీనివసరావు,షేక్ హుస్సేన్ బేగ్,లాల్ భేగ్,నాగుల్ మీరా,జానీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరుట్లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రచారం





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీ విప్ ఈరవత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కొమిరెడ్డి కరం,నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీ విప్ ఈరవత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కొమిరెడ్డి కరం జేన్ వెంకట్, లింగారెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

అయిలపూర్ గ్రామంలో...

కోరుట్ల నియోజకవర్గంలోని అయిలపూర్ గ్రామంలో కోరుట్ల మండల బూత్ స్థాయి సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ధర్మపురి శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోమిరెడ్డి కరంచంద్, సుజిత్ రావు, జువ్వాడి కృష్ణారావు, లింగారెడ్డి, జేన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నామినేషన్ ర్యాలీ నా విజయానికి నాంది....రాష్ట్రంలో ఎన్డీఏకుటమి గెలుస్తుంది

## జనసేన టీడీపీకూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి .రామాంజనేయులు







అక్షరవిజేత,భీమవరం
ఈ రోజు నా నామినేషన్ కోసం భీమవరంలో జరిగిన ర్యాలీ నా విజయానికి నాంది... అని జనసేన టీడీపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి.రామాంజనేయులు (అంజి బాబు)ఎన్నికల చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వేలాదిమంది స్వచ్ఛందంగా తరలివచ్చి నాకు మద్దతు పలి కారని పేర్కొన్నారు. నామినేషన్ వేసిన తర్వాత బిజెపి మరియూ టీడీపీ జనసేన నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. భీమవరం నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల నుంచి తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా అనేక మంది తరలి వచ్చారన్నారు. కార్లు మోటార్ సైకిల్ తో ర్యాలీలో మధ్య మధ్యలో వచ్చి తనకు మద్దతు ఇచ్చి పాల్గొన్నారని చెప్పారు. భీమవరం మల్టీప్లెక్స్ నుంచి మున్సిపల్ కార్యాలయంవరకు వేల మంది మున్సిపల్ అనుసరించారన్నారు.. తన విజయం ఖాయం అన్నారు. తన పరిధిలోని ఏడు అసెంబ్లీలో కూడా కుటమి అభ్యర్థులకు గెలుస్తారని వ్యక్తం చేశారు..టీడీపీ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కోళ్ల. నాగేశ్వరావు మాట్లాడుతు ప్రస్తుతం ఎన్డీఏ కూటమి విజయానికి ఆంధ్రప్రదేశ్లో అనుకూలమైన పరిస్థితులు బాగా కనిపిస్తున్నాయన్నారు. కూటమి విజయం సాధించి అధికారం చేపడు తుందన్నారు. టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులు అందరూ గెలుస్తారు అన్నారు. .ఆచంట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన టీడీపీకూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజి బాబు)ఖరారు అయినప్పుడు ఆయన వీక్ కాండిడేట్ అంటూ ప్రచారం చేశారు వాళ్ళు ఇప్పుడు చెంపలు వేసుకోవాలి అన్నారు.. బలమైన అభ్యర్థిగా అంజి బాబు గెలుస్తున్నా రన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయి కులమతాలకు అతీతంగా కూడా మీ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారన్నారు. తణుకు అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన కూటమి వలన జిల్లాలోని ఏడు అసెంబ్లీలలో ప్రజల నుంచి ఎంతో మద్దతు లభిస్తుంది అన్నారు.. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ఏడు అసెంబ్లీలోనూ పార్లమెంట్ లోనూ కూటమి అభ్యర్థులదే విజయం అన్నారు. అంజి బాబు కు లభించిన మద్దతు ఏమిటో ఈ నామినేషన్ ప్రదర్శనలు లో తేలిపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు( చినబాబు), జనసేన పార్టీ ఇంచార్జ్ కొటికలపూడి గోవిందరావు పార్టీ అధ్యక్షులు చనమల్ల చంద్రశేఖర్ , మాజీ కౌన్సిలర్ గాదిరాజు తాతారాజు బంగార్రాజు ,గంటా త్రిమూర్తులు, పంతం సతీష్ గురుమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు రాయలంమాజీ సర్పంచ్ కోళ్ల రామచంద్ర రావు (అబ్బులు)కోళ్ళ. సీతారాం రాయలం మాజీ ఉపసర్పంచ్ దండు. సోమరాజు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోళ్ల. నాగబాబు(టీడీపీ నడింపల్లి శ్రీనివాసరాజు సుబ్బరాజు),, పాలపర్తి, జాన్సన్, గణపతి వీరమల్లు. వెంకట్ గౌడు, భీమవరం నియోజకవర్గ తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కాసాని .గౌడ్, భీమవరంనియోజవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల సీతారామయ్య (కే.ఎస్) మల్లుల. శ్రీధర్, రవిరాజు, బాలం. నాగరాజు, బొల్లా. రాంబాబు, నరాలశెట్టి. భాస్కరరావు, కోడె. శీను తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు టౌన్ జనరల్ సెక్రటరీ పత్తి హరి వర్ధన్ దార బత్తుల నాగ శ్రీనివాస్ , మెర్ల. ప్రవీణ్ కుమార్ ,వీరమల్లు శ్రీనివాస్, కూన శ్రీనివాస్ ( గ్యాస్ శ్రీను)వేగేశ్న కనకరాజు సూరిఅభిమానులు తదితరులు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు....

విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024
హైదరాబాద్






## మానవులంతా సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలి

### వికారాబాద్ జిల్లా జమాతే ఇస్లామి అధ్యక్షుడు అంజాద్ హుస్సేన్






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
సోదర సౌభాతృత్వంతో ప్రజలు కలిసిమెలిసి ఐకమత్యంగా అన్నదమ్ముల్లా జీవించాలని వికారాబాద్ జిల్లా జమాతే ఇస్లామి అధ్యక్షుడు అంజాద్ హుస్సేన్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆలంపల్లిలోని ఇస్లామిక్ సెంటర్లో జమాతే ఇస్లామి హింద్ ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా జమాతే ఇస్లామి అధ్యక్షుడు అంజాద్ హుస్సేన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనాబ్ సాదిక్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని మానవులంతా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. జమాతే ఇస్లామీ హింద్ చేసే ప్రతి కార్యక్రమం సామాజిక దృక్పథంలో చేసే కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జమాతె ఇస్లామి అధ్యక్షుడు ఫయాజ్, రాష్ట్ర తెలుగు స్పీకర్ సాదిక్ మోహియొద్దిన్, ప్రముఖ వ్యాపారి తస్వర్ అలి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, జమాతె ఇస్లామి కార్యకర్తలు అబీబుర్ రహమాన్, ఎంఏ రవూఫ్ జాకీర్ మోహియొద్దిన్ ఇమాంపాష స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అఫ్నాన్ ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి ఓటమి భయం పట్టుకుంది:: ఆడారి ఆనంద్ కుమార్



అక్షర విజేత గోపాలపట్నం:: ప్రజాధరణ ఆజోష్ చూస్తుంటె జగన్ మోహన్ రెడ్డి పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అర్థమవుతుంది అని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు, పశ్చిమ నియోజకవర్గం పరిధి 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, వార్డు అధ్యక్షులు రేవర్ల సత్యనారాయణ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పిలా ఉమారాణి ఆధ్వర్యంలో ఎంపీ బొత్సా ఝాన్సీ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి వస్తేనే మా బతుకులు బాగుంటాయనె ఉద్దేశం ప్రజలందరిలో ఉందన్నారు, పశ్చిమ నియోజకవర్గం లో తప్పకుండా వైఎస్ఆర్సిపి భారీ మెజార్టీతో గెలుపొందుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు, ఎవరు ఎంత మైండ్ గేమ్ ఆడినా కార్యకర్తలు తమ వైపే ఉన్నారనే దీమా వ్యక్తం చేశారు, తెలుగుదేశం ఎమ్మెల్యే ఈ ఐదు సంవత్సరాలు ఎమి పట్టించుకోలేదని కనీసం కరోణా విపత్కర పరిస్థితిలో కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు, చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలు వల్ల తెలుగుదేశం పార్టీ నాయకులలొ ఓటమి భయం పట్టుకుందని, జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి కావటం తధ్యమన్నారు, ముందుగా హిమాచల్ నగర్ నూకాంభిక అమ్మవారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం లక్ష్మీ నగర్, గణపతి నగర్, మొలగాడ హౌసింగ్ కాలనీలలో ప్రచారం చేశారు, పూల దండలు హారతులతో స్థానిక మహిళలు ఆనంద్ కుమార్ కు బ్రహ్మరథం పట్టారు, దారి పొడవునా వైసీపీ జెండాలతో రోడ్లు జనసంద్రమయ్యాయి, ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లీం రిజర్వేషన్ లను రద్దు చేస్తాం

**- ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లను పెంచుతాం**

**-నిజామాబాద్ బిజేపి ఎంపి అభ్యర్థి ధర్మపూరి అరవింద్**




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : దేశంలో ముస్లీం రిజర్వేషన్ లను రద్దు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ లను మరింతా పెంచుతామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. ఒక మతం ప్రాతిపాధికంగా ఇచ్చే రిజర్వేషన్ లు చెల్లవని సుప్రిం కోర్టు ఎన్నడో చెప్పిందని, ఈ విషయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చాల బహిరంగ సభల్లో ముస్లీంలకు రిజర్వేషన్ లు తీసివేస్తామని ప్రకటించాడాన్ని ఆయన గుర్తుచేసారు. గురువారం పార్టి జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో అరవింద్ మాట్లాడుతూ బిజేపి అధికారంలోకి వస్తే ముస్లీంలకు ప్రస్తుతం ఇస్తున్న రిజర్వేషన్ లను తొలిగించి, దళిత, గిరిజనులకు వాటిని పెంచి ఇస్తామని అన్నారు. బిజేపి పై చార్జీషీట్ వేసేంత స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఓటుకు నోటు కేసులో సుప్రీం కోర్టు తన తీర్పును జూన్ 24న వెలువరించనున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తే జైలు శిక్ష పడి ముఖ్యమంత్రి పధవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టి ఎన్నికల మెనిపేస్టో భయంకరంగా ఉందన్నారు. నాటి ప్రధాని మన్ మోహన్ సింగ్ కుడా అదే చెప్పాడని, నేడు రాహుల్ గాంధి దానిని వల్లే వేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ మెనిఫేస్టో అమలు చేయడం ద్వార భారత్ ను తాలీబాన్ లకు అడ్డగా మారుస్తారని ఆరోపించారు. ప్రపంచంలో భారత అర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉంటేనే దేశం పురోగతి ఈ విధంగా ఉందని మరోసారి మోడి ప్రధాని అయితే, దేశం మూడోస్థానంలో ఉంటే దేవలప్ మెంట్ ఊహించలేమని అన్నారు. మోడీని ప్రపంచం నమ్మి విశ్వ గురువుగా భారత్ ను గుర్తించడంతో ప్రపంచం సెక్యూలర్ లుగా ప్రకటించుకున్నారని అన్నారు. ప్రపంచంలో ముస్లీం దేశాలలో దేవాలయాల నిర్మాణాలు జరుగుతుండటం, అందుకు నిధర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామన్న హమీల సంగతి ఎమైందని రేవంత్ ను ప్రశ్నించారు. ఋణమాఫీ విషయంలో డిసెంబర్ 25 ఏమైందని కొత్తగా సెప్టెంబర్ 17 సంగతేమిటని ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంధన ధరలు మండిపోతున్నాయని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా పెట్రోల్, డిజిల్ ధరలు ఎందుకు తగ్గించలేదో ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఎవరెన్ని ఎత్తులు వేసినా ప్రజలు కమలం పార్టీక పట్టం కడుతారని అరవింద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఓక్ పర్నిచర్169 స్టోర్ ను ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ కొయ్యే

**మోషేన్ రాజు, రాష్ట ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్....మెట్రో సిటీల్లో ఒకటిగా భీమవరాన్ని చేసుకుందాం...**





అక్షరవిజేత,భీమవరం:
కార్పొరేట్ సంస్థలన్నీ తరలివస్తున్నాయని, మెట్రో సిటీల్లో ఒకటిగా భీమవరాన్ని చేసుకుందామని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పిప్పి రోడ్డులో రాయల్ ఓక్ పర్నిచర్ స్టోర్ ను మండలి చైర్మన్ మోషేన్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాయల్ ఓక్ పర్నిచర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తూ నూతన స్టోర్ ను భీమవరంలో ప్రారంభించడం అభినందనీయమని, దీనితో దేశ వ్యాప్తంగా 169వ స్టోర్ గా చేరుకోవడం గొప్ప విశేషమని అన్నారు. రాయల్ ఓక్ ఇన్కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మధన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భీమవరంలో 169వ స్టోర్ గా ప్రారంభించామని, ఆంధ్రలో 14వ స్టోర్ అని, కస్టమర్స్ కు అందుబాటు ధరలో నాణ్యతతో కూడిన పర్నిచర్ అందించడమే రాయల్ ఓక్ లక్ష్యమని అన్నారు. రాయల్ ఓక్ యునైటెడ్ స్టేట్స్, ఇటలీ, మలేసియా, ఇండియా వంటి దేశాలలో పర్నిచర్ కలెక్షన్ అందిస్తున్నామని, దేశ వ్యాప్తంగా 200 కంటే ఎక్కువ స్టోర్ లతో రాయల్ ఓక్ పర్నిచర్ హైదారాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, కొలకత్తా, చెన్నై, న్యూ ఢిల్లీ, బెంగళూర్, భోపాల్, అహ్మదాబాద్, గౌహతి కోచితో సహా 116 కంటే ఎక్కువ ప్రాంతాలలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వినియోగదారులకు వారి కలల గృహాలకు అనువైన పర్నిచర్ అందిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో రాయల్ ఓక్ పర్నిచర్ ఫ్రాంచేజ్ హెడ్ కిరణ్ చబ్రియా, స్టేట్ హెడ్ అంగర నాగేంద్ర బాబు, తమ్మయ్య కోటేర, రాజేష్, మానేపల్లి నాగన్నబాబు, తోట బోగయ్య, తిరుమాని ఏడుకొండలు, వినయ్, విజయ్, గాదిరాజు సుబ్బరాజు, గూడూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బీజేపీ భారీ బహిరంగ సభకు బయలుదేరిన మర్కుక్ మండల బిజెపి శ్రేణులు



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం నుండి చలో సిద్దిపేట విజయ సంకల్ప సభ కు మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయిరెడ్డి రాం రెడ్డి మాజీ జెడ్పీటిసి సింగం సత్తయ్య ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్,కొమురయ్య శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా ఆధ్వర్యంలో సుమారు 500 మంది బిజెపి కార్యకర్తలు నాయకులతో కలిసి సభకు బయలుదేరారు.సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ యొక్క సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు సాయిరెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని, గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేస్తాడని గడప గడపకు ప్రధానమంత్రి చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకువెళ్తామని తెలియజేశారు.మెదక్ గడ్డపై ఎగిరేది కాషాయ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సింగం సత్తయ్య, ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,కొమురయ్య, శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, తిరుపతి రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జిలు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అచ్చంపేట కానిస్టేబుల్ రాందాస్

అచ్చంపేట:అక్షర విజేత
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం సలేశ్వరం జాతరలో 75 నుండి 80 సంవత్సరాలు చెందిన వృద్ధురాలు సలేశ్వరం జాతరలో దర్శనం అయిన తర్వాత సాయంత్రం ఐదు గంటలకు తిరిగి ఆమె గుడి దగ్గర నుండి కొండపైకి ఎక్కడానికి దిక్కు తోచని స్థితిలో రెండు చేతులతో రాళ్లను పట్టుకొని వస్తుంటే. అది చూసిన వెంటనే అచ్చంపేట సీఐ కు సమాచారం ఇవ్వగా సి ఐ ఉత్తర్వుల మేరకు క్రింది నుండి నేను నా భుజంపై ఎత్తుకొని కొండపై వచ్చి ఆమెకు నాగర్ కర్నూల్ పంపడం జరిగింది.కానిస్టేబుల్ రాందాస్ తెలిపారు. ఇలాంటి మానవత్వం ఉంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని పలువురు అంటున్నారు మరింత మేలు జరుగుతుం దని పలువురు అంటున్నారుఈ సందర్భంగా అచ్చంపేట సీఐ కి కానిస్టేబుల్ రాందాస్ కి పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం ఏప్రిల్ 26,2024

## మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం కావాలని డిఎంహెచ్ఓ సుదర్శనం పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలోని జాతీయ కీటకం జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక వినాయక నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ఇచ్చిన నినాదం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయాలని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని అందులో మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా మెదడువాపు ,బోదకాలు అన్నారు. కానీ జిల్లాలో గత సంవత్సరం నుండి ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని దీనికి కారణం పరిసరాల పరిశుభ్రత పాటించడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ను నిర్వహించడం, రక్తపూతల సేకరణ ఇలాంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు ,పర్యవేక్షక సిబ్బంది విస్తృతంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమైంది అన్నారు. ముఖ్యంగా మలేరియా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, చూసుకోవాలని వ్యక్తిగత%శీ% గా కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలను వాడడం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల్లో నీటి నిలువని లేకుండా చూసుకోవడం ,ఒకసారి వాడ పడేసిన ప్లాస్టిక్ సంచులు, కప్పులు, టైర్లు, పాత బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు, లాంటి వాటిలో నీటి నిలువ లేకుండా శుభ్రపరుచుకోవడం వాటిని తొలగించడం నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ ,వినియోగించడం ఇలాంటివి చేయాలని, అదేవిధంగా సమాజ పరంగా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోమురుగునీటి నిలవాలని లేకుండా చూసుకోవడం, తొలగించడం ,వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆశ, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం లాంటివి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి ఇంటింటిని సందర్శించి జ్వర%శీ%తో బాధపడే వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించడం, మలేరియా రాకుండా జాగ్రత్తలు తెలియజేయడం, నిరంతరం అవగాహన కలిగించడం, రక్తపూతల సేకరణ, సమయానికి చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లాంటివి జిల్లాలో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సార్ గారు మాట్లాడుతూ మలేరియా సంబంధించినటువంటి వ్యాధి లక్షణాలు జిల్లాలో గత%శీ%లో మరియు ప్రస్తుతము ఎలాంటి మలేరియా నియంత్రణ చర్యలు చేపడుతున్నదనీ వివరించారు. అదేవిధంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మతున్నేసా బేగం, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ వెంకట్ రవి, శ్రీనివాస్ నటరాజ్, సిహెచ్ఓ సక్రం, పర్యవేక్షకురాలు శాంతకుమారి, డిపి ఏ%శీ%ఓ శ్రీనివాస్ , స్వామి, శ్రీనివాస్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొనసాగిన తాండూరు “భాష్యం” జూనియర్ కళాశాల విజయ ప్రభంజనం.



అక్షర విజేత, తాండూర్
తాండూర్ పట్టణంలో బుధవారం విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో తాండూర్ పట్టణ “భాష్యం” కళాశాల సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించారని,మొదటి సంవత్సరం %పీజ% లో ఆర్. కీర్తన 464/470(%బూజ% 8.0),ఈ. శ్రావ్య 463/470(%బూజ% 9.3),ఆర్.వర్ష 462/470(%బూజ% 8.5),కె.రక్షిత 461/470(%బూజ% 7.8),బి.ఆర్తి 461/470(%బూజ% 9.0).అలాగే %దీఅ్వా.జ% లో పి.నందిని 425/440(%బూజ% 8.5),అస్మా తంకీన్ 420/440(%బూజ 8.5),జ.జు.జ%లో చేతన్ కుమార్ 461/500(%బూజ% 7.7),ఆస్థా ఉపాధ్యాయ 458/500(%బూజ 8.2),వీజుజ% గ్రూపులో అర్పిత 434/500(%బూజ% 8.0),ఈ. నందిని 430/500(%బూజ% 8.2) అదే విధంగా ద్వితీయ సంవత్సర ఫలితాల్లో %పీజ% లో పటేల్ భాగ్యశ్రీ 986/1000,ఎం. ప్రశాంతి 979/1000.%దీఅ్వా.జ%లో సాయి స్ఫూర్తి 968/1000,హరీష్ 958/1000,మాధురి 957/1000.%జజుజ% లో టి. సౌమ్య 967/1000,దీపక్ 921/1000 లాంటి అద్భుత ఫలితాలు సాధించి కాలేజ్ టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం,అలాగే అన్నీ గ్రూపులల్లో సుమారు 80శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉందని ఈ విజయానికి కారణమైన అధ్యాపక బృందానికి,తల్లిదండ్రులకు, విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అనురాధ రమేష్, ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి,అధ్యాపకులు వెంకట్ రెడ్డి, మల్లికార్జున్,గోవర్ధన్,నరేష్,సుప్రజా, మధురిమ,పూర్ణిమ పాల్గొన్నారు.

# అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ అభ్యర్థి......

## కొర్లపాటి బ్రహ్మానంద రావు నాయుడు.(కే.బీ.ఆర్. నాయుడు)....ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం....





అక్షరవిజేతభీమవరం:
కేంద్రంలో అధికారం చేపట్టబోయేది ఇండియా కూటమి నర్సాపురం నుంచి నా విజయం ఖాయమని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కే.బీ.ఆర్. నాయుడు. అన్నారు నర్సాపురం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నాయుడు గురువారం నామినేషన్ దాఖలు చేశారు . నామినేషన్ దాఖలు చేయడానికి ఎస్ ఆర్ కె ఆర్ కాలేజ్ దగ్గర గల రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి ర్యాలీ ప్రారంభమై ఇండియా కూటమిలోగల సిపిఐ ,సిపిఎం పార్టీలు కలయికతో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగు చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్లాలి అన్నారు ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద మహిళకు 833 మూడు రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదని అన్నారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, భీమవరం నియోజకవర్గకాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) రాష్ట్ర అధికార ప్రతినిధి సోడాదాసి గంగయ్య పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల .బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మీతోనే ఉన్నా .మీ వెంటే ఉంటా ....ఆదరించండి మరోసారి గెలిపించండి

## ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్





అక్షరవిజేత,భీమవరం :
మీతోనే ఉన్నానని, మీ వెంటే ఉంటున్నానని, ప్రజలంతా ఆదరించి మరోసారి గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ, విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. భీమవరం ఒకటో వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గాన్ని మెట్రో సిటి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి వార్డులోను సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరెన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. తాను చేసిన అభివృద్ధి ల్యాండ్ మార్క్ గా కనిపిస్తున్నాయని, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతిపక్షాలకు బురద జల్లడం తప్ప వాళ్ళు చేసిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో 24 గంటలపాటు త్రాగునీరు పట్టణ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అమృత పథకం మూడో విడతలో రూ 48 కోట్ల నిధులను మంజూరు చేయించి పక్కా ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ 58 నెలల కాలంలో నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మందికి పైగానే ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటుగా రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను ఇవ్వడం జరిగిందని, మొదటి విడతగా లబ్ధిదారులు గృహాలను నిర్మించుకుంటున్నారని అన్నారు. తాను నియోజకవర్గ ప్రజల సహకారంతో శాశ్వత ప్రాతిపదికన ఇన్ని అభివృద్ధి పనులు చేశానని, మరోసారి విజయం అందించి గెలిపించాలని కోరారు. ప్రచార పర్వంలో ప్రజలు ఆదరిస్తున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో 175 సీట్లకు 175 సీట్లను కచ్చితంగా గెలుచుకుంటామని, అదే మాదిరిగా 25 ఎంపీ సీట్లు కూడా గెలుచుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నవరత్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించామని, దాదాపుగా 90 శాతం మహిళలకు ఈ పథకాలు అందాయని అన్నారు. మే నెల 13వ తేదీ ఎప్పుడు వస్తుందా, ఎప్పుడు ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. భీమవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను ప్రజలు అఖండ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారుకార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్, గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, పంతం సతీష్,, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, పేరిచర్ల సత్యనారాయణ రాజు , కోడె యుగంధర్, కొల్లి ప్రసాద్, తిరుమాని ఏడుకొండలు, నందమూరి ఆంజనేయులు, గాదిరాజు రామరాజు, ఏ ఎస్ రాజు, అభిరుచి రఘు, జంగం మాణిక్యాలరావు, కడలి ధర్మారావు, నాగరాజు శ్రీనివాసరాజు,గొలగాని సత్యనారాయణ, నల్లం రాంబాబు, ముత్యాల రామారావు, రామిశెట్టి జయసూర్య, చెల్లబోయిన సూర్యప్రకాష్, కానుబోయిన వెంకటరమణ , భలే ఏసుబాబు, గంటా సుందర్ కుమార్, నూకల కనకారావు, ఇంటి సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చల్లా నాగులు

అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మండల నాయకులు చల్లా నాగులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు గళ్ళ సత్యనారాయణ సమక్షంలో చల్ల నాగులకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి సమైక్యతకు సేవలు అందించి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి సయా సహకారాలు అందించాలని కోరారు. అనంతరం చల్లా నాగులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ ప్రతిష్టకు అన్ని తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ ప్రతిష్టకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ గ్రామ స్థాయిలో పార్టీని ముందంజలో నిలబెట్టడానికి విశేష కృషి చేస్తానని నాపై నమ్మకంతో నాకు సహాయ సహకారాలు అందించిన మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

